www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 03 | మంగళవారం | 10 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

ప్రేమ లేకుండా మీరు జీవించ లే రు, ఎందుకంటే మీ స్వభావమే ప్రేమ.అయితే, మీ కోసం మరొక రి ప్రేమపై మీరు ఆధారపడాల్సిన అవసరం లేదు.ప్రతిచోటా వెలు గును పంచడానికి దీపాలను వె లిగించండి; అదే సమయంలో, మీరు కూడా ఒక అందమైన దీప మని, ఆనందాన్ని మరియు జ్ఞా నాన్ని పంచడానికి ఇక్కడకు వ చ్చారని గుర్తుంచుకోండి. మీ దగ్గ రకు వచ్చే ప్రతి ఒక్కరూ ఆనం ద మనే వెలుగును అనుభవిం చా లి, ఎవరూ బాధపడకూడదు. మీరు ఇదే కోరుకోవాలి. "మనల్ని బాధించేది నొప్పి కాదు, నొప్పి గురించి మనం చేసే ఆ లోచనే మనల్ని బాధిస్తుంది. మ నల్ని ఇబ్బంది పెట్టేది పరిస్థి తు లు కావు, ఆ పరిస్థితుల పట్ల మనకు ఉండే భయమే మనల్ని ఇబ్బంది పెడుతుంది."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



ప్రజాబలంతో ప్రభంజనం

మోడీ, కేడీ అయినా తలవంచం



మోదీ అయినా.. కేడీ అయినా.. భయపడం

సంక్రాంతి తర్వాత ప్రజాబలంతో సునామీ సృష్టిస్తాం

దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు.. ప్రజలకు తిరిగి ఇచ్చేస్తా

బియ్యం ధరలపై భయమొద్దు.. ఏడాదికి సరిపడా నిల్వలు

కేటీఆర్ గడ్డం పెంచుకుంటే రేవంత్‌రెడ్డి కాలేడు

2028 డిసెంబరు నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం

కొడంగల్‌లో రైతు ఆత్మీయ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య తీరుస్తా

ప్రజా దీవెన, రంగారెడ్డి : 'ఢిల్లీలో ఉన్న మోదీకైనా, ఫామ్‌హౌస్‌లో ఉన్న కేడీకైనా భయపడేది లేదు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధికి ఎవరైనా తలవంచాల్సిందేనన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీని సైతం ఎదిరించి నిలబడతామని, ప్రధాని మోదీ అయినా, ప్రతిపక్ష నేత కేసీఆర్ అయినా అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గబోమని చెప్పారు. సంక్రాంతి తరువాత ప్రజాబలంతో సునామీ

మిగతా 2 లో



ప్రశాంతంగా దండకారణ్యం

గత ఏడాదిగా దండకారణ్యంలో ప్రశాంతత

బస్తర్‌లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

భద్రత బలగాలతో కలిసి దీపావళి సంబరాలు

ప్రతీ ఏటా సాయుధ బలగాల మధ్య దీపావళి సంబరాలు జరుపుకుంటూ వచ్చిన ప్రధాని మోడీ, ఈసారి కూడా అదే సంప్ర దాయాన్ని కొనసాగించారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్ చేరుకుని మోడీ, బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాల మధ్య దీపావళి జరుపుకున్నారు.

4

కోటిమంది మహిళలు కోటీశ్వరులు



కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా

బీఆర్ఎస్‌ను మహిళలు ప్రశ్నించాలి.. వాత పెట్టాలి

కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్

కొడంగల్‌లో పుట్టినరోజు వేడుకలు

2

నేడే ఆత్మకథ ఆవిష్కరణ



ఇందిరా గాంధీ మరణంపై సోనియా

రక్తపుమడుగులో విగతజీవిగా అత్తగారు

అంగరక్షకుల కాల్పుల్లో మరణం

బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్ లో సోనియా గాంధీ వివరణ

4

మూడోబంధానికి ముగింపు

పవన్ కల్యాణ్, అన్నా కొణిదెల విడాకుల నిర్ణయం

మంచి స్నేహితులుగా కొనసాగుతాం

విడాకులపై సంయుక్త ప్రకటన విడుదల



ప్రజా దీవెన, అమరావతి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధిపతి, సినీ నటుడు పవన్ కల్యాణ్... ఆయన సతీమణి అన్నా లెజ్‌నెవా తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. దీనిపై సోమవారం రాత్రి ఉమ్మడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. 'మా శ్రేయోభిలాషులు... సన్నిహితులకు'... అంటూ పవన్ కల్యాణ్ కొణిదెల, అన్నా కొణిదెల పేర్లతో ఈ ప్రకటన వెలువడింది. "మా జీవితంలో ముఖ్యమైన భాగాన్ని కలిసి గడిపాం. ఇప్పుడు పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాం. మా వైవాహిక జీవితం ముగిసినప్పటికీ... మంచి స్నేహితులుగా, మా పిల్లలకు మంచి తల్లిదండ్రులుగా

మిగతా 2 లో



ప్రజలే లేకుండా ప్రజాభిప్రాయమా!

ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ

డీపీఆర్ లేకుండానే మూసీ ప్రాజెక్టు టెండర్లు

నిలదీసిన బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నదని, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం కాకుండానే మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తున్నదని మండిపడ్డారు.

3

దివాళి మృత్యుఘోష

దేశవ్యాప్తంగా అగ్నిప్రమాదాల్లో 23 మంది మృత్యువాత

7 చోట్ల ప్రమాదాలు.. సజీవ దహనమైన పలు కుటుంబాలు

దీపావళి రోజు దేశవ్యాప్తంగా సంభవించిన వరుస అగ్నిప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఢిల్లీ, రాజస్థా న్ రాష్ట్రాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవా రుజాము వరకు జరిగిన ఏడు ప్రధాన ప్రమాదాల్లో ఏకంగా 23మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.



3



జిల్లా పరిపాలనాధికారికి

జైలుశిక్ష

కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు తీర్పు

నిషేధిత జాబితా నుంచి ప్లాట్లను తొలగించనందుకు..

అప్పీలుకు వీలుగా శిక్ష అమలు

4 వారాలు నిలిపివేత

ప్రభుత్వఉద్యోగి సస్పెన్షన్‌కు

ప్రత్యేక ఉత్తర్వులు అనవసరం



ప్రజాబలంతో ప్రభంజనం

మొదటి పేజీ తరువాయి

సృష్టిస్తామని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో మూడో రోజు పర్యటనలో భాగంగా సోమవారం కొడంగల్ నివాసం నుంచి బయలుదేరిన సీఎం రేవంత్‌రెడ్డి.. దారిలో పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకున్నారు. అక్కడి నుంచి లగచర్ల చేరుకుని ఇండస్ట్రియల్‌కారిడార్‌లో నిర్మిస్తున్న ఎకో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వేలాది మందితో కలిసి హకీంపేట బహిరంగ సభ వరకు పాదయాత్ర నిర్వహించారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన రైతు ఆత్మీయ సభలో మాట్లాడుతూ.. దేవుడు తనకు జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి వరకు అన్ని అవకాశాలు ఇచ్చాడని, ఇక ప్రజలకు తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. తెలంగాణను నంబర్‌వన్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టేందుకు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని, సీఎం అయిన తరువాత ఒక్క రోజూ సెలవు తీసుకోలేదని చెప్పారు.

కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం..

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని, అయితే ఈ సమస్యను కలిసికట్టుగా ఎదుర్కొందామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సాధారణంగా కరువు వస్తే ఆహార ధాన్యాలు, తాగునీటి కొరత ఏర్పడుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో మాత్రం ప్రధానంగా నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని అన్నారు. రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యానికి కొదవ లేదని, 12 నెలలకు సరిపడా బియ్యాన్ని ఖజానాలో దాచిపెట్టామని తెలిపారు. ఈ ఒక్క సీజన్‌లో వడ్లు పండించకపోయినా ఏడాదికి సరిపడా సన్న బియ్యం ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. ప్రజలు బియ్యం ధరలు పెరుగుతాయని భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సంక్రాంతి తర్వాత కొడంగల్ నుంచి ప్రజాబలం కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని చెప్పారు. ప్రజల వద్దకు వెళ్లి కరువును ఎదుర్కొనే కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రోజే తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా నిలబెట్టాలనుకున్నానని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. “ధనిక రాష్ట్రం, మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న తెలంగాణలో ఏడో తారీకు వచ్చినా ఉద్యోగస్తులకు జీతభత్యాలు ఇవ్వడం లేదు. ఎందుకని అడిగితే.. పదేళ్లలో కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు అధికారులు చెప్పారు. నెత్తిమీద అప్పు.. చేతిలో చిప్ప పెట్టి అయ్యగారు పోయి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఇప్పుడే గాడిలో పెడుతున్నాం. 5లక్షల మంది ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇస్తున్నాం. మిగతా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 5వ తేదీన ఇస్తున్నాం” అని సీఎం వివరించారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత ఎంతో మంది నాయకులు తెలంగాణ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించినా పాలమూరు వలసలు ఆగలేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడితే పాలమూరు రైతుల కష్టాలు తీరుతాయని, వలసలు ఆగుతాయని భావించి 2009 ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతిచ్చామని తెలిపారు. ఉద్యమం దెబ్బతినకూడదని విఠల్‌రావును పక్కనపెట్టి కేసీఆర్‌ను పార్లమెంటుకు పంపించామని చెప్పారు. తెలంగాణ సాధన కోసం కనిపించిన ప్రతి దేవుడినీ మొక్కుకున్నామని, రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ పాలమూరు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తారని ప్రజలు ఆశించారని అన్నారు. అయితే తనను ఆదరించిన పాలమూరు ప్రజల కష్టాలను కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు.



పది జన్మలెత్తినా రేవంత్‌రెడ్డివి కాలేవ్

కేటీఆర్ తనను అనుకరించేందుకు ప్రయత్నిస్తున్నారని, గడ్డం పెంచుకున్నంత మాత్రాన నాయకత్వ లక్షణాలు రావని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. “కేటీఆర్.. నీకు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టింది.. బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో తెలియదు. మోకాళ్ల దాకా కాళ్లకు అడ్డం పడే విధంగా గడ్డం పెంచుకున్నా, పది జన్మలు ఎత్తినా.. ఎప్పటికీ నువ్వు రేవంత్ రెడ్డివి కాలేవు” అని సీఎం వ్యాఖ్యానించారు. కొడంగల్‌కు నీళ్లు వస్తే కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. “కొడంగల్ బాగుపడతుందని గోల చేస్తున్నారు. మీ అయ్య సొమ్ము లేదా మీ సొమ్ము ఏమన్నా గుంజుకున్నామా? లేకపోతే మీ బ్యాంకులో ఉన్న సొమ్ము అడిగామా? మా కష్టమే కదా ఇది? మా భూములే కదా? మా హకీంపేట, మా పోలేపల్లి, ఈర్లపల్లి, లగచర్ల ప్రజలు ఇచ్చినా మా భూములే కదా? మా భూముల్లో పరిశ్రమలు పెట్టుకుంటే మీకెందుకు బాధ?” అని ప్రశ్నించారు. కేటీఆర్ ఇక్కడ సాగునీటి ప్రాజెక్టులు ఆపే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు అడ్డుపడినా ఇక్కడ ప్రారంభించిన రూ.10 వేల కోట్ల పనులు పూర్తి చేస్తామని, 2028 డిసెంబరు నాటికి కృష్ణా జలాలు తీసుకొచ్చి కొడంగల్ భూముల్లో పచ్చని పంటలు పండించే బాధ్యత తనదని ప్రకటించారు. హైదరాబాద్ నుంచి కొడంగల్‌కు గంటలో చేరుకునేలా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, దానికి ఇరువైపులా పది వేల ఎకరాల్లో పారిశ్రామిక వాడలు నిర్మిస్తున్నామని, అందులో కొడంగల్‌లోనే 3వేల ఎకరాల్లో రూ.వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మీడియా మిత్రుల ఇళ్లస్థలాల సమస్య తనకు తెలుసునని, దానిని పరిష్కరించే బాధ్యత తనదేనని సీఎం రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కారణంగా ఇళ్ల పట్టాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినప్పటికీ ఏదో ఒక మార్గంలో వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

పాదయాత్రగా బహిరంగ సభకు..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం కొడంగల్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి రోడ్డు మార్గంలో పోలెపల్లికి చేరుకున్నారు. పోలెపల్లి శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం లగచర్ల భారీ బహిరంగ సభకు పాదయాత్రగా బయలుదేరారు. సీఎంతో పాటు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో కొడంగల్ అభివృద్ధికి మరింత ముందుకు సాగుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో రూ.9,053 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు.

సీఎం విజనరీతో కొడంగల్‌లో వెలుగులు: భట్టి

తరతరాలుగా వెనుకబడి ఉన్నపాలమూరు ప్రాంతాన్ని సీఎం రేవంత్ రెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హకీంపేట సభలో కొనియాడారు. తరతరాలుగా వెనకబాటుకు గురైన కొడంగల్ నియోజకవర్గంలో.. సీఎం విజనరీతో ఇప్పుడు వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. “కొడంగల్ ప్రజలు అదృష్టవంతులు. ఈ ప్రాంతంలో ఒక మహా అద్భుతం జరుగుతోంది. ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం ఎంతో ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించి, దృడసంకల్పంతో వాటిని ముందుకు తీసుకువెళుతున్నారు” అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కేవలం గంటలో కొడంగల్‌కు చేరుకునేలా రహదారి నిర్మాణం చేపడుతున్నారని, ఆ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. ఇక.. అధికారం కోల్పోయిన వారు, అధికారంలోకి రావాలని చూస్తున్నవారు ప్రజలను అబద్దాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు వారి మాటలు నమ్మొద్దని.. వాస్తవాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కరువును ఎదుర్కొనేందుకు రైతులు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ కరువు కాంగ్రెస్ తెస్తోందని.. సీఎం రేవంత్‌రెడ్డి తెస్తున్నారని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తుమ్మల మండిపడ్డారు.

మళ్లీ రేవంతే సీఎం కాంగ్రెస్‌కు 100 సీట్లు ఖాయం: మహేశ్ గౌడ్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలుచుకోవడం ఖాయమని.. రేవంత్ రెడ్డే మళ్లీ సీఎం అవుతారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. హకీంపేటలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు.. కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు చూస్తే మళ్లీ కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందన్నారు. మరెవరైనా అధికారం కోసం ఆశపడితే వారి ఆశలు అడియాసలేనన్నారు. “ఈ రాష్ట్రాన్ని దోచుకున్నవారు దాచుకున్నవారు సోషల్ మీడియా వేదికగా ఇంకేదో ఆశలు పెట్టుకుంటున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు. మళ్లీ ఇక్కడ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారనే మాట కూడా ఈ సందర్భంగా చెబుతున్నా”నన్నారు. కాగా.. తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన విజయవంతమైంది. మూడు రోజులపాటు కొడంగల్‌లో గడిపిన సీఎం రూ.10వేల కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సోమవారం ఆయన వేలాదిమందితో లగచర్లలో నిర్వహించిన పాదయాత్రలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హకీంపేటలో జరిగిన బహిరంగ సభకు 50వేల మందికిపైగా జనం తరలి వచ్చారు. ఈ సభ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. కాగా.. మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పరిపాలన యంత్రాంగమంతా కొడంగల్‌లోనే ఉండడంతో మూడు రోజులపాటు పండుగ వాతావరణం నెలకొంది.

మూడోబంధానికి ముగింపు

మొదటి పేజీ తరువాయి

కొనసాగుతాం. మా పిల్లల ఆనందం, శ్రేయస్సు ఎప్పటికీ మా ఉమ్మడి ప్రాధాన్యాల్లో భాగంగా ఉంటుంది. మా వ్యక్తిగత జీవితంలో జరుగుతున్న మార్పు ఇది. దీనిని అర్థం చేసుకుంటారని, మా ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం. మా ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు” అని ఆ ప్రకటనలో తెలిపారు. పవన్ కల్యాణ్‌కు ఇది మూడో వివాహం. ఆయన సినీరంగ ప్రవేశం తర్వాత ఒక యువతిని పెళ్లాడారు. కొన్నేళ్లకు వారు విడిపోయారు. ఆ తర్వాత 2009లో నటి రేణూ దేశాయ్‌ని పెళ్లాడారు. వీరు కూడా పరస్పర అవగాహనతో విడిపోయారు. 2013లో రష్యాకు చెందిన అన్నా లెజ్‌నెవాను పవన్ పెళ్లి చేసుకున్నారు.

జిల్లా పరిపాలనాధికారికి జైలుశిక్ష

కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు తీర్పు
నిషేధిత జాబితా నుంచి ప్లాట్లను తొలగించనందుకు..
అప్పీలుకు వీలుగా శిక్ష అమలు.. 4 వారాలు నిలిపివేత

ప్రజా దీవెన, హైదరాబాద్ : నిషేధిత జాబితా భూములకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఆరునెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అప్పీలుకు అవకాశం కల్పిస్తూ జైలుశిక్ష అమలును నాలుగువారాలపాటు నిలిపివేసింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్ రెవెన్యూ గ్రామ పరిధిలోని మన్నె ముత్యాలమ్మ కుంట సర్వే నెంబర్ 536, 537, 657, 658లలో పిటిషనర్లు పీ శివలీల, పీ వెంకటేశ్వర్లుకు చెందిన ప్లాట్ నెంబర్లు 62, 59లను రిజిస్ట్రేషన్ యాక్ట్-1908 సెక్షన్ 22ఏ (నిషేధిత జాబితా) నుంచి తొలగించాలని పేర్కొంటూ జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం గతంలో తీర్పు ఇచ్చింది. 60 రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే, 60 రోజులు పూర్తయినప్పటికీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదిస్తూ.. కలెక్టర్ కోర్టు ఉత్తర్వులు పాటించకపోవటమేగాక, నిషేధిత జాబితా నుంచి తమ ప్లాట్లను తొలగించాలన్న దరఖాస్తును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. 18 ఏళ్ల కింద ల్యాండ్ రిఫామ్స్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును కలెక్టర్ తన ఉత్తర్వులను కారణంగా చూపుతున్నారని.. అయితే ఆ కేసు అప్పీల్ దశలో తిరస్కరణకు గురైన విషయాన్ని కలెక్టర్ పట్టించుకోలేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ల్యాండ్ రిఫామ్స్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఇప్పటికే కొన్ని ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించారని.. మిగతా వాటిని తొలగించకుండా కారణాలు చెప్పడాన్ని ఆక్షేపించింది. అదే లేఅవుట్‌లో పిటిషనర్ల ప్లాటు పక్కన ఉన్న మరో ప్లాటును అప్పటి జిల్లా కలెక్టర్ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ 2022లో ఉత్తర్వులు జారీచేసిన విషయాన్ని ప్రస్తుత కలెక్టర్ పట్టించుకోలేదని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా, ఉద్దేశపూర్వకంగా కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు ఆరునెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. కాగా ఈ తీర్పుపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు.

స్టే ఉత్తర్వులను పట్టించుకోనందుకు..

మరో కోర్టు ధిక్కరణ కేసులో రిజిస్ట్రేషన్లశాఖకు చెందిన ముగ్గురు అధికారులకు జైలుశిక్ష పడింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ పీ శ్రీను, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌లు వీ అశోక్, పీ మధుబాబులకు ఆరునెలల జైలుశిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ ఎన్ తుకారాంజీతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పు జారీచేసింది. ఇదే కేసులో ఏడీఆర్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ సీహెచ్ దామోదర్‌రావుకు సైతం జైలుశిక్ష పడింది. హైదరాబాద్ బాచుపల్లి గ్రామపరిధిలోని సర్వే నెంబర్ 140లోని 10 ఎకరాల భూమి విషయంలో ద్విసభ్య ధర్మాసనం స్టే ఇచ్చినప్పటికీ ఆ స్టే ఉత్తర్వులను పట్టించుకోకుండా ఏడీఆర్ ఎస్టేట్స్ సమర్పించిన డాక్యుమెంట్లను సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేశారు. కంపెనీ ఎండీతోపాటు అధికారులకు హైకోర్టు డివిజన్ బెంచ్ జైలుశిక్ష విధించింది. శిక్ష అమలును 4 వారాలపాటు నిలిపివేసింది.

అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీపై మహిళా కమిషన్ ఆగ్రహం

2న విచారణకు రావాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఆదేశం

ప్రజా దీవెన, హైదరాబాద్ : వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్యకు రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించింది. 12వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వ్యవసాయ వర్సిటీలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ముసిని తేజశ్రీ ఈ నెల ఏడో తేదీన మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తనను లైంగికంగా వేధించారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పిటిషన్ సమర్పించగా.. ఈ మేరకు నోటీసు జారీ అయింది. ఈ విషయమై బాధితురాలు తేజశ్రీ.. ఇప్పటికే ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వీసీ జానయ్య వేధిస్తున్న తీరును వివరించారు. ఈ నెల 7వ తేదీన యూనివర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు, పీహెచ్‌డీ స్కాలర్స్, విద్యార్థులు... బాధితురాలు తేజశ్రీతో కలిసి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆవరణలో నిరసన చేపట్టారు. వీసీని పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించి వీసీకి నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ ఘటనపై సీఎం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కళాశాల నుంచి వర్సిటీ పరిపాలన భవనం వరకు టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పలువురు ఉద్యోగులు విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాట వినని మహిళా అధికారులను బదిలీ చేయడం సర్వ సాధారణమైపోయిందని జగిత్యాల వ్యవసాయ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత పేర్కొన్నారు. తేజశ్రీని వీసీ వేధించాడని తెలుసుకుని ఓ మహిళగా ఆమెకు అండగా నిలవాలనే ఇక్కడికి వచ్చానన్నారు. దీనిపై సీఎం రేవంత్ స్పందించి విచారణ కమిటీ వేయాలని కోరారు. వీసీ ఫోన్‌లో వేధిస్తున్నాడని, చాంబర్‌కు పిలిచి ఇష్టానుసారంగా మాట్లాడాడని మూడు నెలల క్రితమే తేజశ్రీ చెప్పిందని మైక్రో బయాలజీ విభాగం హెడ్ త్రివేణి పేర్కొన్నారు. తమకు వీసీపై ఎలాంటి కోపం లేదని, ఒక మహిళకు జరిగిన అన్యాయంపై విచారణ జరగాలని కోరుకుంటున్నామని నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శి సులోచన పేర్కొన్నారు. బదిలీ చేసినందుకే కొందరు ఉద్యోగులు వీసీ జానయ్యపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు, అధ్యాపకులు పేర్కొన్నారు. వీసీకి మద్దతుగా నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్‌తోపాటు అధ్యాపకులు వ్యవసాయ కళాశాలలో సమావేశమై.. అనుకూలంగా నినాదాలు చేశారు. బదిలీ అయిన వారందరూ ఏకమై వీసీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వయోపరిమితి పెంపు సాధ్యం కాని వారు సైతం దీనికి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వీసీగా బీసీ ఉన్నందునే కుట్రలు చేస్తున్నారన్నారు. కాగా, వ్యవసాయ వర్సిటీలో పనిచేస్తున్న తెలంగాణేతరులను వారి స్వరాష్ట్రాలకు పంపించాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మానవతరాయ్ కోరారు.

కోటిమంది మహిళలు కోటీశ్వరులు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆడబిడ్డల ఆశీర్వాదమే తనకు శక్తి అని, వారి వల్లే తాను ఈ స్థాయికి ఎదిగానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం– మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖాముఖి కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులకు కొత్తగా మంజూరు చేసిన 4.50 లక్షల పింఛన్ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళలు కేవలం సంఘాల సభ్యులుగా కాకుండా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెడితే రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టినట్టేనన్నారు. “మహిళా శక్తే.. నా శక్తి. అందుకే మీ అందరి మధ్య నా పుట్టినరోజు నిర్వహించుకోవాలని ఇక్కడకు వచ్చాను. ఆడ బిడ్డల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తా. నా పుట్టినరోజును మహిళా శక్తికి అంకితం చేస్తున్నా” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఆడబిడ్డ నిలబడితే కుటుంబం బాగుపడుతుంది

ఆడబిడ్డ నిలబడితే కుటుంబం నిలబడుతుందని, అందుకే ప్రతీ ప్రభుత్వంపథకాన్ని మహిళల పేరుతోనే అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని కోటి మంది ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు. “ఆడబిడ్డలను ఉన్నత చదువులు చదివించ ండి. ఆడపిల్లకు వెంటనే పెళ్లి చేయవద్దు. బాగా చదువుకుని తన కాళ్ల మీద తాను నిలబడితే ఇంటికి క్యూ కట్టి.. ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకుంటారు” అని సీఎం అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 2,842 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.306 కోట్లు చెక్కు, కొడంగల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్, ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు రూ.కోటి మంజూరు పత్రం, కోస్గి, గుండుమల్ మండల సమాఖ్యలకు సోలార్ పవర్ యూనిట్ల స్థాపన కోసం రూ.2.07 కోట్ల చెక్కు, జిల్లాలో 2001 మంది కొత్త పింఛన్‌దారులకు పెన్షన్ మంజూరు పత్రాలు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, స్పీకర్ ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రసంగం ముగిసిన తర్వాత వేదిక పైనుంచి కిందకు వచ్చి మహిళలను కలిశారు. ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పేందుకు మహిళలు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనరసింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు..

కేటీఆర్ సొంత చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆమెను ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడని సీఎం రేవంత్ అన్నారు. అలాంటి వ్యక్తి మహిళలను ఉద్ధరిస్తానంటున్నారని ఎద్దేవా చేశారు. “చింపిరి గడ్డమేసుకుని ఊరూరు తిరుగుతున్నాడు. సొంత చెల్లెలే ఆయనను దగుల్బాజీ అంటోంది. చెల్లి ఏదైనా తప్పు చేసినా క్షమించి అక్కున చేర్చుకునేవాడే అన్న. కేటీఆర్ మాత్రం జైలు నుంచి వచ్చిన చెల్లిని బయటకు పంపించేశాడు. రాఖీ పండగ రోజు ఇక్కడ ఉంటే రాఖీ కడుతుందోమోనని విదేశాలకు వెళ్లాడు. మంచీ చెడు చెప్పాల్సిన తండ్రి ఫాంహౌస్‌లో పడుకున్నాడు” అని సీఎం విమర్శించారు. పదేళ్లు అధికారం ఇస్తే ఏమిచ్చారో అడగండని సూచించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తే.. కళ్లలో నిప్పులు పోసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆటో డ్రైవర్లతో పంచాయతీ పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వారు వచ్చినప్పుడు నిలదీయాలని, రొట్టెలు కాల్చే కడ్డీని ఎర్రగా కాల్చి.. వాత పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచన విధానాన్ని పెంపొందించే లక్ష్యంతో సర్ సీవీ రామన్ సైన్స్ మ్యూజియాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో రూ.6.06 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ఆదివారం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. మ్యూజియంలో వివిధ గ్యాలరీలను సందర్శించారు.

ప్రజలే లేకుండా ప్రజాభిప్రాయమా !

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్ దుర్మార్గం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రజా దీవెన, హైదరాబాద్ : 'ఇందిరమ్మ రాజ్యంలో పరామర్శ కూడా నేరమేనా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పరిగి బహార్‌పేట్ చౌరస్తా వద్ద అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఖండించారు. నరేందర్‌రెడ్డి అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి భరోసానిచ్చేందుకు వెళ్తున్న నాయకుడిని నిర్బంధించాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తూ ప్రతిపక్ష నేతల గొంతునొక్కుతున్నదని మండిపడ్డారు. అక్రమ అరెస్ట్‌లు, కేసులు, నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే ప్రభుత్వ విధానంగా మార్చుకున్నదని తూర్పారబట్టారు. ప్రభుత్వ కక్ష సాధింపు, దుర్మార్గపు చర్యలకు బీఆర్ఎస్ భయపడబోదని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజలు, పార్టీ కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

హైదరాబాద్‌లో స్నాప్‌షబీ జీసీసీ

ప్రజా దీవెన, హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సంస్థ తన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటు చేసింది. అమెరికాలోని జార్జియా రాష్ట్రం కేంద్రంగా పనిచేసే ఎంటర్‌ప్రైజ్ డేటా ఇంటలిజెన్స్ ప్లాట్‌ఫామ్ సంస్థ స్నాప్‌షబీ.. ఈ జీసీసీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు సోమవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. వచ్చే ఐదు నుంచి ఏడేళ్లలో ఈ కేంద్ర అభివృద్ధి, విస్తరణ కోసం 10 కోట్ల డాలర్లకు పైగా ఖర్చు చేయబోతున్నట్టు స్నాప్‌షబీ తెలిపింది. దాదాపు 20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2014 నుంచి స్నాప్‌షబీ హైదరాబాద్‌లో కార్యకలాపాలు సాగిస్తోంది.

వైద్య శాఖలో కొలువుల జాతర

2,929 పోస్టులుభర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు

ఇప్పటికే 996 పోస్టులకు ఆర్థిక శాఖ ఆమోదం

మిగిలిన వాటికి అంగీకారం లభించగానే ఉద్యోగ ప్రకటన

మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు నియామక బాధ్యతలు

చివరిదశలో 2,711 పోస్టుల భర్తీ ప్రక్రియ

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరోమారు కొలువుల జాతరకు సిద్ధమైంది. త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి సిద్ధమవుతోంది. ఈ మేరకు వైద్యశాఖలోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 2,929 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 996 పోస్టులకు ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతినివ్వగా, మిగిలిన 1,933 పోస్టులకు ఆమోదం లభించాల్సి ఉంది. త్వరలోనే ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. కాగా, ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతించిన 996 పోస్టుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 198, ఆయుష్ ఫార్మసిస్ట్ గ్రేడ్-2 పోస్టులు 308, టెక్నీషియన్ పోస్టులు 290, బయోమెడికల్ ఇంజినీర్లు 14, ఫిజియోథెరపిస్టులు 46, రేడియోగ్రాఫర్లు 11, ల్యాబ్ టెక్నీషియన్లు 73, ఏఎన్ఎంలు 54 పోస్టులు ఉన్నాయి. వీటిని తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, వైద్య విద్య సంచాలకులు, ఆయుష్, ఎంఎన్‌జే, ఐపీఎం తదితర విభాగాల్లో భర్తీ చేయనున్నారు. ఆర్థికశాఖ అనుమతి రావాల్సి ఉన్న మరో 1,933 పోస్టుల్లో ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో 134 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, డీఎంఈ పరిధిలో 288 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఉన్నాయి. వీటితోపాటు 716 అసిస్టెంట్ ప్రొఫెసర్, 148 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 194 స్టాఫ్ నర్సు, 96 ల్యాబ్ టెక్నీషియన్, 119 జూనియర్ అసిస్టెంట్, 238 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులున్నాయి.

ఖాళీల వారీగా నోటిఫికేషన్లు

ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పోస్టులవారీగా ఖాళీలు, విభాగాల వారీగా అవసరాలను ఖరారు చేసి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్లు జారీ చేయనుంది. జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకాలు మాత్రం టీపీఎస్సీ ఆధ్వర్యంలో జరగనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు వైద్య ఆరోగ్యశాఖలో 2,711 పోస్టుల భర్తీ ప్రక్రియను నిర్వహిస్తోంది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ పరిధిలోని ఎంపీహెచ్ఏ(ఫీమేల్) పోస్టుల భర్తీ దాదాపుగా పూర్తయ్యింది. త్వరలో తుది జాబితాను ప్రకటించనున్నట్లు వైద్యవర్గాలు వెల్లడించాయి. మొత్తం 1931 ఎంపీహెచ్ఏ (ఫీమేల్) పోస్టులను భర్తీ చేస్తున్నారు. ఫార్మాసిస్టు గ్రేడ్-2కు సంబంధించి 732 పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుంది. సాంకేతిక కారణాలతో వీటి భర్తీలో జాప్యం చోటు చేసుకుంది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామక ప్రక్రియ కాస్త ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ 48 పోస్టులకుగాను 4 వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి, వెయిటేజ్ మార్కులను చెక్ చేయడానికి ఎక్కువ సమయం పడుతున్నట్లు వైద్యవర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాతవైద్యశాఖలో13,401 పోస్టులను భర్తీ చేసింది.

డీకే, కుటుంబంపై భక్తుల కన్నెర్ర!

బెంగళూరు, నవంబరు 9 : కర్ణాటకలోని హాసనాంబ ఆలయంలో వీఐపీ సంస్కృతిపై భక్తుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. స్వయంగా రాష్ట్ర సీఎం డీకే శివకుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఆలయంలో ఎక్కువసేపు గడిపారంటూ, క్యూలైన్ ఆపేశారంటూ భక్తులు అసహనానికి గురై, ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆలయంలో ముఖ్యమంత్రి కూర్చున్న దృశ్యాలు కనబడుతున్న ఎల్ఈడీ స్క్రీన్‌పై చెప్పులు విసిరారు. హాసన్ జిల్లా కేంద్రంలోని హాసనాంబ ఆలయాన్ని ఏడాదికి ఒకసారి పదిరోజులపాటు మాత్రమే తెరుస్తారు. ఆ సమయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు వస్తారు. ఆదివారం రద్దీ ఉన్న సమయంలో శివకుమార్ తన కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి వెళ్లారు. గర్భగుడిలో పూజలు నిర్వహించుకున్నారు. సీఎం పర్యటనతో పోలీసులు ముందుగానే దర్శనాలను నిలిపివేశారు.

ఖర్గే దీపావళి శుభాకాంక్షలపై వివాదం

న్యూఢిల్లీ, నవంబరు 9: దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే శుభాకాంక్షలు చెబుతూ చేసిన వ్యాఖ్యలపై వివాదం నెలకొంది. దీపావళిని ఖర్గే 'ఖుషియోన్‌కా ఈద్'గా అభివర్ణించటంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ముస్లిం సమాజాన్ని బుజ్జగించటం కోసం హిందూమత సంప్రదాయాలను అవమానించటం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా విమర్శించారు. దీపావళిని అదే పేరుతో పిలవటానికి సమస్య ఏమిటన్నారు. ఈద్‌ను 'ఖుషియోన్‌కా దివాళి'గా పేర్కొనే ధైర్యముందా అని సవాల్ విసిరారు. బీజేపీ విమర్శలను కాంగ్రెస్ ప్రచార విభాగం ఇంచార్జి పవన్‌ఖేరా తిప్పికొడుతూ.. ఈద్ అనే పదానికి ఉన్న అర్థం పండుగ అని స్పష్టం చేశారు. ద్వేషాన్ని నింపుకొన్న సంఘీయులకు తప్ప ఇతరులకు ఎవరికీ ఖర్గే వ్యాఖ్యలతో సమస్య లేదన్నారు.

మాస్టర్ ప్లాన్ సిద్ధం!

అంతర్జాతీయ హంగులతో ఫ్యూచర్ సిటీ

71 గ్రామాలు, 1.80 లక్షల ఎకరాల్లో అభివృద్ధి

పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట

ప్లాన్ సిద్ధం చేసిన సింగపూర్ సంస్థ

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరణ

జోన్లవారీగా భూకేటాయింపులపై స్పష్టత

లైఫ్‌సైన్సెస్ హబ్‌కు 4,000 ఎకరాలు,

నివాస ప్రాంతాలకు 2,477 ఎకరాలు



ప్రజా దీవెన, హైదరాబాద్ : అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత ఆధునిక నగరంగా రూపుదిద్దుకోనున్న 'ఫ్యూచర్ సిటీ' మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సింగపూర్‌కు చెందిన 'డీపీ ఆర్కిటెక్ట్స్' ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించింది. 7 మండలాలు, 71 రెవెన్యూ గ్రామాలు, 867 చదరపు కిలోమీటర్ల పరిధిలో.. 1.80 లక్షల ఎకరాల విస్తీర్ణంతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. త్వరలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో దీన్ని ఆవిష్కరించనున్నట్టు సమాచారం. నగర అస్తవ్యస్త విస్తరణకు చెక్ పెడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీసీ– దక్షిణ హైదరాబాద్) పరిధిలో సమగ్ర అభివృద్ధికి వీలుగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు పురపాలక శాఖ అధికారులు తెలిపారు. ఎఫ్‌సీడీఏ మాస్టర్ ప్లాన్‌లో ప్రధానంగా ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. భూ వినియోగ ప్రణాళిక కింద.. వ్యవసాయం, నివాస, పారిశ్రామిక, వాణిజ్య, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను స్పష్టంగా విభజిస్తారు. సమతుల్య అభివృద్ధి కింద పరిశ్రమలు, పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తూనే.. ఉద్యోగుల నివాసాలు, విద్య, వైద్యం, సామాజిక వసతుల కల్పన చేపడతారు. పర్యావరణ పరిరక్షణ కోసం..సహజ నీటి వనరులు, పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 2047 నాటికి పెరిగే జనాభా, పారిశ్రామిక, రవాణా అవసరాలకు అనుగుణంగా నగర విస్తరణకు వీలు కల్పించేలా ఈ ప్రణాళికలో దృష్టి పెట్టినట్లు సమాచారం. అలాగే, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లో.. రోడ్ల అనుసంధానతకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతిపాదితరేడియల్ రోడ్లు, రీజినల్ రింగ్‌రోడ్డు, జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులను అనుసంధానించే ప్రతిపాదనలున్నాయి. అంతర్గత రవాణా, లాజిస్టిక్స్ వ్యవస్థలను అనుసంధానించడం మాస్టర్‌ప్లాన్‌లో కీలక అంశంగా ఉంది. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించి పర్యావరణ అనుమతులపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలైంది. దీంతో.. మాస్టర్ ప్లాన్‌లో చెరువులు, నాలాలు, అటవీ ప్రాంతాలు, సహజ జలవనరుల పరిరక్షణకు స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాల్సిన అవసరం ఉందని ఎఫ్‌సీడీఏ గుర్తించింది. దీంతో పారిశ్రామిక అభివృద్ధి, పట్టణీకరణ కారణంగా స్థానిక గ్రామాలు, పరిసర ప్రాంతాలపై పర్యావరణ ప్రభావం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించారు.

ప్రత్యేక జోన్లు.. కేటాయింపులు..

ఫ్యూచర్‌సిటీలో అత్యధికంగా లైఫ్ సైన్సెస్ హబ్ కోసం 4,000 ఎకరాలను ప్రతిపాదించారు. నివాస ప్రాంతాలకు 2,477 ఎకరాలు కేటాయించారు. అయితే, మాస్టర్ ప్లాన్‌లో తమ భూములను ఏ జోన్ పరిధిలో పెడతారోనన్న ఆందోళన రైతులు, భూ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో నెలకొంది. రైతుల హక్కులు, భూ సేకరణ, పరిహారం, పర్యావరణ పరిరక్షణ అంశాలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు.

సమ్మక్కసాగర్ డీపీఆర్ వెనక్కి

పూర్తి ఆయకట్టు వివరాలను అందించకపోవడమే కారణం

ఎన్‌వోసీ కోసం ముమ్మరంగా సంప్రదింపులు చేస్తున్న ప్రభుత్వం

మూడుసార్లు ఛత్తీస్ గఢ్ సీఎంతో మంత్రి ఉత్తమ్ భేటీ

దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టుల డీపీఆర్‌లు వెనక్కి

డిండి, కాళేశ్వరం అదనపు టీఎంసీపై నేడు సీఎం సమీక్ష



ప్రజా దీవెన, హైదరాబాద్ : సమ్మక్క సాగర్ (తుపాకుల గూడెం) ప్రాజెక్టు సవివర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) వెనక్కి పంపింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ నీటిపారుదల శాఖ సమర్పించిన సీడీవో (సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్) సర్టిఫికెట్‌పై సీడబ్ల్యూసీ అభ్యంతరం తెలిపింది. ప్రాజెక్టును అప్రైజల్ (సాంకేతిక, ఆర్థిక పరిశీలన)లో ఉన్న ప్రాజెక్టుల జాబితా నుంచి తొలగించింది. ప్రాజెక్టుల కింద ఏ మేరకు భూములకు సాగునీరు అందిస్తున్నారనే వివరాలను ధ్రువీకరించకపోవడం తదితర కారణాలతో దేశవ్యాప్తంగా పలు నీటిపారుదల ప్రాజెక్టుల డీపీఆర్‌లను సీడబ్ల్యూసీ వెనక్కి పంపుతూ నిర్ణయం తీసుకుంది. సమ్మక్కసాగర్ విషయానికి వస్తే.. 2011లో 10ని కమాండ్ ఏరియాను మాత్రమే ధ్రువీకరించి, ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను దాఖలు చేశారు. కానీ, డీపీఆర్‌లను పరిశీలించాలంటే విధిగా వందశాతం కమాండ్ ఏరియా సర్వే చేసి, ధ్రువీకరించాల్సిందే అని సీడబ్ల్యూసీ గుర్తు చేసింది. అవసరమైన మార్పులు చేసి, నిబంధనలకు అనుగుణంగా సవరించిన డీపీఆర్‌ను మళ్లీ సమర్పించాలని తెలంగాణ నీటిపారుదల శాఖను ఆదేశించింది. ఈ ఏడాది అక్టోబరు 15న సీడబ్ల్యూసీ అన్ని రాష్ట్రాల సీఎస్‌లకూ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. నీటిపారుదల ప్రాజెక్టుల డీపీఆర్‌ల తయారీలో కీలక మార్పులు చేసింది. ప్రాజెక్టు కమాండ్ ఏరియాలో చివరి రైతు పొలం వరకు నీటిని చేరవేసే వ్యవస్థను అంచనా వేయడానికి 100 శాతం ప్రాంతంలో సమగ్ర సర్వే నిర్వహించాలని స్పష్టం చేసింది. ప్రధాన కాలువతోపాటు బ్రాంచ్ కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు సహా కాలువల వ్యవస్థలు, నిర్మాణాలపై 100 శాతం పరిశీలన జరపాలని నిర్దేశించింది. ఈ నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించనందున సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనను అప్రైజల్ ప్రక్రియ నుంచి తొలగిస్తున్నట్లు సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. సీడబ్ల్యూసీ 2010లో జారీ చేసిన డీపీఆర్ తయారీ మార్గదర్శకాలతోపాటు అక్టోబరు 15న జారీ చేసిన తాజా సూచనలను అనుసరించి సవరించిన డీపీఆర్‌ను ఈ-పీఏఎంఎస్ (ఈ-ప్యామ్) పోర్టల్ ద్వారా తిరిగి సమర్పించాలని సూచించింది. డీపీఆర్ తయారీలో డ్రోన్లు, లైడార్ (లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్), డీజీపీఎస్/ఆర్టీకే-జీపీఎస్, హెచ్ఆర్ఎస్ఐ, జీఐఎస్, హైరిజల్యూషన్ డిజిటల్ ఎలివేషన్ వెడల్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతలను వినియోగించాలని సీడబ్ల్యూసీ సూచించింది. కాలువల అలైన్‌మెంట్, భూసేకరణ అవసరాలు, ఇప్పటికే ఉన్న లేదా ప్రతిపాదిత మౌలిక వసతులతో తలెత్తే సమస్యలను గుర్తించేందుకు పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లోని సమాచారాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. డిజైన్లు, డ్రాయింగ్‌లతోపాటు సీడీవో ధ్రువీకరించిన సర్టిఫికెట్‌ను కూడా సమర్పించాలని స్పష్టం చేసింది. కేంద్ర నిధులతో చేపట్టే ప్రాజెక్టుల్లో ఆమోదించిన వ్యయాన్ని మించి పెరిగే అదనపు భారాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుందని కూడా మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం సొంత నిధులతోనే కట్టుకుంటోంది. రూ.9257 కోట్లతో చేపట్టిన ఈ బ్యారేజీలో 95 శాతం మేర పనులు పూరయ్యాయి. ఈ బ్యారేజీలో నీటిని నిల్వ చేసి.. బ్యాక్‌వాటర్‌ను దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఎత్తిపోయడం ద్వారా పూర్వ ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు నీరందించాలనేది ప్రభుత్వ లక్ష్యం

ఎన్‌వోసీ కోసం..

సమ్మక్కసాగర్ డీపీఆర్‌కు సీడబ్ల్యూసీలోని అంతరాష్ట్ర విభాగం తప్ప.. అన్ని డైరెక్టరేట్లూ ఇప్పటికే క్లియరెన్స్‌లు ఇచ్చాయి. ముంపునకు సంబంధించి ఛత్తీస్ గఢ్ నుంచి ఎన్‌వోసీ తెచ్చుకుంటే ఈ ప్రాజెక్టుకు క్లియరెన్స్‌లు ఇస్తామని సీడబ్ల్యూసీ ఇదివరకే చెప్పింది. 2023 డిసెంబరులో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సమ్మక్కసాగర్ ప్రాజెక్టు అనుమతులపై దృష్టి పెట్టింది. ఒకసారి స్వయంగా నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్ గఢ్‌కు వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయిని కలుసుకొని ఎన్‌వోసీపై చర్చించారు. తర్వాత హైదరాబాద్, న్యూఢిల్లీలో కూడా ఆయనతో చర్చలు జరిపారు. పలు దఫాలు ఫోన్‌లో కూడా ఆయనతో సంప్రదింపులు జరిపారు. మరోవైపు.. ముంపు అధ్యయనానికి అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చింది. ఆ అధ్యయన నివేదిక వచ్చాక ముంపుపై అంచనాలు రూపొందించి.. భూములకు గరిష్ఠ పరిహారం ఇస్తామని ప్రభుత్వం ఛత్తీస్ గఢ్ హామీ కూడా ఇచ్చింది. మరోవైపు.. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో పలుమార్లు భేటీ అయి వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో డీపీఆర్‌ను వెనక్కి పంపించడం కలకలం రేపింది.

ఇదీ సమస్య..

ఈ బ్యారేజీకి అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం 2021 సెప్టెంబరులో డీపీఆర్ దాఖలు చేయగా.. దీనిపై అభ్యంతరాలు/అభిప్రాయాలు తెలియజేయాలని కోరుతూ సీడబ్ల్యూసీ ఈ డీపీఆర్‌ను కు పంపించింది. తెలంగాణ విజ్ఞప్తితో అధికారులు బ్యారేజీని 2023 సెప్టెంబరు 6 నుంచి 9దాకా పరిశీలించారు. బ్యారేజీ పూర్తిస్థాయి నీటినిల్వ 83 మీటర్లు కాగా... అక్కడిదాకా ముంపునకు గురయ్యే భములకే పరిహారం చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే గరిష్ఠ వరద 2022 జూలై 17, 19వ తేదీల్లో 88 మీటర్ల దాకా రికార్డయిందని.. ఆ మేరకు ముంపునకు గురయ్యే భూములకు కూడా పరిహారం చెల్లించాల్సిందేనని గతంలో పట్టుబట్టింది. తాజాగా దీనిపై ఆ రాష్ట్ర సర్కారు ఐఐటీ ఖరగ్‌పూర్ నిపుణులతో అధ్యయనం చేయించింది. బ్యారేజీ వద్ద 87 మీటర్ల గరిష్ఠ వరదతో బీజాపూర్ జిల్లాలోని పోటరు, కౌటరు, తుర్లగడ, గంగారం, కంబాలపేట, సీతానగరంలో 100 ఎకరాలు ముంపునకు గురయ్యే ముప్పు ఉందని ఆ అధ్యయనంలో తేలింది.

ఇజ్రాయెల్ కొత్త ప్రధాని ఐసెన్‌కోట్!

యాషర్ పార్టీ నేతను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన అధ్యక్షుడు హెర్జాగ్

67 మంది ఎంపీల మద్దతు.. కింగ్ మేకర్లుగా అరబ్ పార్టీలు

జెరూసలేం: ఇజ్రాయెల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ సైన్యాధిపతి, యాషర్ పార్టీ నేత గడి ఐసెన్‌కోట్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే బాధ్యతను దేశాధ్యక్షుడు ఇసాక్ హెర్జాగ్ అప్పగించారు. పార్లమెంట్‌లో 120 మంది సభ్యులకు గాను అత్యధికంగా 67 మంది ఎంపీల మద్దతు (కీలక మెజారిటీ మార్క్ 61) సాధించడంతో ఐసెన్‌కోట్‌కు ఈ అవకాశం లభించింది. ఈ పరిణామం ప్రస్తుత ప్రధాని నెతన్యాహుకు రాజకీయంగా గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు సేసి ఇజ్రాయెల్ పార్లమెంట్ (నెస్సెట్)లో మెజారిటీ నిరూపించుకునేందుకు ఐసెన్‌కోట్‌కు 28రోజుల గడువు ఉంటుంది. అవసరమైతే మరో 14రోజుల గడువు కోరొచ్చు. అప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో విఫలమైతే నెతన్యాహుకు మరోసారి అవకాశం లభించే వీలుంది. ఇద్దరు నేతలూ విఫలమైతే మళ్లీ ఎన్నికలు జరిగే పరిస్థితి ఏర్పడవచ్చు.

అతిపెద్ద పార్టీ అయినప్పటికీ

అక్టోబర్ 27న జరిగిన ఎన్నికల్లో నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ 27స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ, ఆయన ఆధ్వర్యంలోని జాతీయవాద కూటమి బలం గతంలో ఉన్న 68 నుంచి 53 స్థానాలకు తగ్గిపోగా.. ఆయన వ్యతిరేక కూటమి 'చేంజ్ బ్లాక్' 48 స్థానాలను సాధించింది. ఏ కూటమికీ స్పష్టమైన మెజారిటీ (61 స్థానాలు) లభించకపోవడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ దశలో అరబ్ పార్టీలకు చెందిన రెండు కూటములు (రామ్, ద జాయింట్ లిస్ట్) సంయుక్తంగా 19 స్థానాలను గెలుచుకుని కింగ్ మేకర్లుగా మారాయి. నెతన్యాహును అధికారం నుంచి తప్పించాలన్న ఏకైక లక్ష్యంతో అవి ఐసెన్‌కోట్‌కు మద్దతు ప్రకటించాయి.

ప్రభుత్వఉద్యోగి సస్పెన్షన్ కు ప్రత్యేక ఉత్తర్వులు అనవసరం

ప్రత్యేక ఉత్తర్వులు అవసరం లేదు: సుప్రీం

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకుపైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే ఆ వ్యక్తి సస్పెండయినట్టేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిపై ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇవ్వాల్సిన పనిలేదని తీర్పు ఇచ్చింది. బిహార్‌కు చెందిన ప్రభుత్వ ఆస్పత్రి అధికారి విశ్వజీత్ సింగ్‌కు బెయిల్‌ను పునరుద్ధరిస్తూ ఈ స్పష్టత ఇచ్చింది. సమస్తిపూర్ సదర్ ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ విశ్వజీత్ గత ఏడాది ఓ కాంట్రాక్టు ఉద్యోగికి పెండింగ్ జీతం కింద చెల్లించాల్సిన రూ.36,421 కోసం రూ.4,000 లంచం డిమాండ్ చేశాడు. అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకొని అరెస్టు చేయడంతో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. దీనిపై తొలుత విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు...తీసుకున్న మొత్తం చాలా తక్కువ అన్న కారణం చూపి బెయిల్ ఇచ్చింది. ఆ కాంట్రాక్టు ఉద్యోగి హైకోర్టును ఆశ్రయించగా ఏడాది తరువాత ఆ బెయిల్‌ను రద్దు చేసింది. దాంతో ఆ అధికారి సుప్రీంకోర్టులో అప్పీలు చేశాడు. విచారణ జరిపిన ధర్మాసనం.. హైకోర్టు వ్యాఖ్యలు సరైనవే అయినప్పటికీ సస్పెండయిన దృష్ట్యా ఈ కేసులో బెయిల్ ఇచ్చుంటే బాగుండేదని తెలిపింది.

దివాళి మృత్యుఘోష

దేశవ్యాప్తంగా అగ్నిప్రమాదాల్లో 23 మంది మృత్యువాత

7 చోట్ల ప్రమాదాలు.. సజీవ దహనమైన పలు కుటుంబాలు

మహారాష్ట్రలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతి

అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 13 మంది దుర్మరణం

ఢిల్లీలో చిచ్చుబుడ్డి పేలి బాలుడి మృతి

న్యూఢిల్లీ : దీపావళి రోజు దేశవ్యాప్తంగా సంభవించిన వరుస అగ్నిప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఢిల్లీ, రాజస్థా న్ రాష్ట్రాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవా రుజాము వరకు జరిగిన ఏడు ప్రధాన ప్రమాదాల్లో ఏకంగా 23మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని మూడు వేర్వేరు చోట్ల జరి గిన అగ్నిప్రమాదాలు 13మందిని బలిగొన్నాయి. కట్నీ జిల్లాలోని బర్రి పట్టణంలోని ఓ ప్లాస్టిక్ వస్తువుల దుకాణ భవనంలో అర్ధరాత్రి మంటలు చెలరేగి, పైఅంతస్తులో నిద్రిస్తున్న ఓ వ్యాపారి కుటుంబానికి చెందిన ఆరుగురు (2నెలల పసికందు సహా) ఊపిరాడక మృతి చెందారు. అలాగే సియోనీ జిల్లాలోని చపారాలో ఓ నగల వ్యాపారి ఇంట్లో జరిగిన ప్రమాదంలో ఆరుగురు సజీవ దహనమ య్యారు. ఉజ్జయినిలో ఓ హార్డ్‌వేర్ దుకాణానికి అంటు కున్న మంటల్లో 107 ఏళ్ల వృద్ధుడు ఊపిరాడక మరణిం చాడు. ఇక,మహారాష్ట్రలోని ధారిశివ్ జిల్లా యేడి గ్రామంలో కిరాణా దుకాణం పైన ఉన్న ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సజీవ దహనమయ్యారు. రాజస్థాన్లోని పాలీ జిల్లాలోని ఓ టపాసుల దుకాణంలో మంటలు చెలరేగి ఇదరు చనిపోయారు. ఢిల్లీలో చిచ్చుబుడ్డి కాలుస్తుండగా పేలి పదేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు.

మృతదేహంతో వెళ్తున్న వ్యాన్‌ను ఢీకొట్టిన ట్రక్కు.. ఏడుగురి మృతి

న్యూఢిల్లీ: ఝార్ఖండ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని వారాణసికి మృతదేహంతో పాటు అంత్యక్రియలకు వెళ్తున్న పికప్ వ్యాన్‌ను ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందగా, మరో 12 మంది గాయపడ్డారు. సోమవారం ఉ దయం హజారీబాగ్ జిల్లాలోని దనువా లోయ సమీపంలో ఆగి ఉన్న వ్యాన్‌ను వెనుక నుంచి వచ్చిన ట్రక్కు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న 19 మందిలో ఐదురుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మిగతా క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం అనంతరం ట్రక్కు డ్రైవర్ పరారయ్యాడు.

గంగాస్నానానికి వెళ్తుండగా ప్రమాదం.. ఆరుగురు స్నేహితులు సజీవ దహనం

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో ఘటన

హిసార్ : దీపావళి వేళ హరియాణాలోని ఆరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. హరిద్వార్‌లో గంగాస్నానానికి కారులో బయలుదేరిన ఆరుగురు స్నేహితులు రోడ్డు ప్రమాదంలో సజీవ దహనమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా జగ్గహేరి సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. గంటకు 120కిలోమీటర్ల వేగంతో వెళ్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని, డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. వెంటనే మంటలు చెలరేగడంతో అందులోని ఆరుగురూ బయటపడలేక ప్రాణాలు కోల్పోయారు. మృతులను హరియాణాలోని హాన్సీ ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. కాగా, సోమవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 11 మంది మృతిచెందగా, మరో 55మంది గాయపడ్డారు.

ప్రశాంతంగా దండకారణ్యం

గత ఏడాదిగా దండకారణ్యంలో ప్రశాంతత

బస్తర్లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

భద్రత బలగాలతో కలిసి దీపావళి సంబరాలు



బస్తర్: ప్రతీ ఏటా సాయుధ బలగాల మధ్య దీపావళి సంబరాలు జరుపుకుంటూ వచ్చిన ప్రధాని మోడీ, ఈసారి కూడా అదే సంప్ర దాయాన్ని కొనసాగించారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్ చేరుకుని మోడీ, బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాల మధ్య దీపావళి జరుపుకున్నారు. కరన్పూర్లోని కోబ్రా ఆపరేషన్స్ బేస్కు చేరుకున్న ఆయన సీఆర్పీఎఫ్ తో పాటు వివిధ భద్రతా బలగాల సిబ్బందితో ముచ్చటిం చారు. జవాన్లకు స్వీట్లు పంపిణీ చేసి దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. దేశ సరిహద్దుల్లోనూ, అంతర్గత భద్రత కోసం మారుమూల ప్రాంతాల్లోనూ విధులు నిర్వహిస్తున్న జవాన్లు తన కుటుంబ సభ్యులేనని, పండుగ సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి దేశ భద్రత కోసం పనిచేస్తున్న సైనికులు, భద్రతా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేయడానికే బస్తర్కు వచ్చినట్లు చెప్పారు. 2026 దీపావళి దేశానికి ఎంతో ప్రత్యేకమైనదని. దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించిన మావోయిస్టు హింసపై భారత్ విజయం సాధించిందని, ప్రతి జిల్లా నక్సలిజం నుంచి విముక పొందిన తర్వాత వస్తున్న తొలి దీపావళి ఇదేనని ప్రధాని అన్నారు. సం ్లపలిజం కారణంగా గతంలో భయాందోళనల మధ్య జీవించిన కోట్లాది మంది ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. నర్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతల పునరుద్ధరణలో భద్రతా బలగాలు చేసిన త్యాగాలు, తక్షణలు. ధైర్య సాహసా లు, అంకితభావం ఎంతో కీలకమని కొనియాడారు. ఈ విజయానికి కృష్ణ చేసిన లక్షణాద మంచి భద్రగా సిబ్బందికి 110 కోట్ల మంది భారతీయుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సిఆర్ఎఫ్ చరిత్రలో గత ఏడాది ఒక ముఖ్యమైన మైలురాయిని గత సాధించిందని మోడీ వెల్లడించారు. 17 ఏళ్ల తర్వాత తొలు ఏడాది కాలంలో ఏది నిర్వహణలో ఒక్క సీఎఫ్ కు కూడా ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు. ఇది దేశ భద్రతా విధానాలు, ప్రభుత్వ దృఢ సంకల్పం, భద్రతా బలగాల ధైర్యసాహసాల ఫలితమని అన్నారు. సీఆర్పీఎఫ్, కోబ్రా, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎ స్ బీ, రాష్ట్ర పోలీసు బలగాలు, బస్తర్ ఫైటర్స్ కమ్షు డోలు, మహిళా భద్రతా సిబ్బం ది సేవ లను ప్రత్యేకంగా ప్రశంసించారు.

బస్తర్ లో అభివృద్ధి వెలుగులు

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేవలం భద్రతా చర్యలకే పరిమితం కాకుండా అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రధాని వివరించారు. ఈ ప్రాంతాల్లో వేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ, 15 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్మాణం, 9,500కి ప పైగా మొబైల్ టవర్లు, సుమారు 175 ఏకలవ్య పాఠశాలలు, 50 ఐటీఐలు, 50 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు జరిగిందన్నా రు. మారుమూల ప్రాంతాల్లో పోస్టాఫీసులు, బ్యాంకు శాఖలు, ఏటీఎంల విస్తరణ చేపట్టామని తెలిపారు.

దిమాగీ నక్సల్స్తో ముప్పు

సాయుధ నక్సలిజంఅంతమైనప్పటికీ, మరో రూపంలో ఆ ముప్పు పొంచివుందని ప్రధాని అన్నారు. దిమాగి నక్సల్స్ పేరుతోకొన్ని రాజకీయ పార్టీలు, వివిధ సంస్థల్లోకి ఇలాంటి శక్తులు చొరబడ్డాయని ఆరోపించారు. ఇలాంటి వారు రాజ్యాంగం, ప్రజాస్వా మ్యానికి వ్యతిరేకంగా ప్రజల్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. దేశ భద్రతను కాపాడాలంటే ఇలాంటి శక్తులను గుర్తించి ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని బలగాలకు సూచించారు.

నేడే ఆత్మకథ ఆవిష్కరణ

ఇందిరా గాంధీ మరణంపై సోనియా

న్యూఢిల్లీ : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య సమయంలో చోటుచేసుకున్న పరిణామాల గురించి కాంగ్రెస్ ఆగ్రనేత సోనియా గాంధీ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తాను ఇంట్లో ఉండగానే కాల్పుల శబ్దం వినిపించిందని.. గార్డెన్లోకి వచ్చి చూడగా అత్తగారు రక్తపు మడుగులో పడి ఉన్నారని చెప్పారు. నవంబర్ 10న విడుదల కానున్న తన ఆత్మకథ బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్లో ఇందిర తన అంగరక్షకుల చేతిలో ఎలా ప్రాణాలు కోల్పోయారు.. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిస్థితుల గురించి వివరించారు. వీటికి సంబంధించి కొన్ని విషయాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. మా ఇంటికి పక్కనే ఇందిర గాంధీ ఆఫీస్ ఉంది. అత్తగారు అక్కడకు బయలుదేతగా.. నేను మా గదిలోకి వచ్చాను. వరుసగా శబ్దాలు వినిపించాయి. అవి విని ఒక్కసారిగా స్తబ్దుగా ఉండిపోయా. ఎవరో నా రూమ్ తలుపులను గట్టిగా బాదుతున్నారు. తలుపు కొడుతున్నది పిల్లల ఆయా ఒంగ్కు అని అర్థమైంది. గట్టిగా ఏడుస్తోంది. తెలియని భయంతో నా గుండె వణుకుతుండగానే తలుపులు తెరిచా. ఒంగ్కు నోట మాటలు రావడం లేదు. గార్డెన్ వైపు దిగాలుగా చూపిస్తూ సైగలు చేస్తోంది. అప్పుడే ఓ అంబాసిడర్ కారు వచ్చింది. ఓ వైపు సంకోచం, మరోవైపు ఆందోళన, భయం. ఊపిరాడటం లేదు.. కుప్పకూలిపోయే పరిస్థితి, కారు దగ్గరకు వెళ్లాను. అత్తగారిని అందులోకి మోసుకె ళ్తుండగా చూశా. పరిస్థితి నాకు అర్థమైంది. ఏడవడం మొదలుపెట్టా,

మోదీ పాలనలో వ్యవస్థల విధ్వంసం

కారు ముందు వరుసలో ఉన్న ఆమె సహాయ కులు కేకలు పెడుతున్నారు. వెనకాల ఉన్న నేను ఆమె ముఖం వైపు చూస్తున్నా. ఆమె చీర మొత్తం రక్తంతో తడిసిపోయింది. ఛాతీపైనా రక్తమే. ఆమె కళ్లు పెద్దగా తెరచి ఉన్నాయి. ఆమెలో ఎటు వంటి కదలికలు లేవు. మమ్మీ... మమ్మీ అనిపిలుస్తూ మాట్లాడించేందుకు ప్రయత్నిం చినప్పటికీ ఎటువంటి స్పందనా రాలేదు. ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో తీవ్ర ఆలస్యం. సైరన్ లేని కారు. భారీ ట్రాఫిక్. సిగ్నళ్లు దాటి ఆసుపత్రికి చేరుకున్నా... లోనికి అనుమతించలేదు. అంతా గందరగోళం. చివరకు ఎమర్జెన్సీ విభాగానికి చేరుకున్నా.. అక్కడా మళ్లీ నిలిపివేశారు. చివరకు వైద్యులు వచ్చి ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లారు. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి లోపలే ఉండాలని అనుకున్నా కానీ, చాలామంది వైద్యులు వచ్చేశారు అని సోనియా వివరించారు.

2027లోనూ భారీ ఉష్ణోగ్రతలు

అత్యంత వేడి సంవత్సరాల్లో ఒకటిగా 2026 రికార్డు: డబ్ల్యూఎంవో

న్యూఢిల్లీ : ఎల్‌నినో అత్యంత బలంగా కొనసాగుతోందని.. ఈ సమస్య సమసిపోలేదని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) హెచ్చరించింది. ఫలితంగా పేద దేశాలకు ఆహార ముప్పు మరింత పెరగనుందని, ఆకలి మరణాలు పెరుగుతాయని పేర్కొంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలతో పోల్చుకుంటే ఈ ఏడాది ఎండలు తారెత్తించాయని తెలిపింది.. దీంతో నాలుగు అత్యంత వేడి సంవత్సరాల్లో 2026 సంవత్సరం కూడా ఒకటిగా నిలిచిందని డబ్ల్యూఎంవో తన నివేదికలో వివరించింది. పారిశ్రామికీకరణ కాలానికి ముందున్న ఉష్ణోగ్రతలతో పోల్చినప్పుడు సగటున 1.47 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు పేర్కొంది. ఈ అంచనా 2026 జనవరి నుంచి సెప్టెంబరు వరకు మాత్రమేనని తెలిపింది. ఈ ఏడాది సగటు ఉ ష్ణోగ్రత 2023, 2025 సంవత్సరాల్లో నమోదైన పూర్తిస్థాయి సగటు ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా ఉన్నట్టు పేర్కొంది. అదేసమయంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన 2024తో పోలిస్తే కొంత మేరకు తక్కువగా ఉందని తెలిపింది. అయితే.. ఈ ఏడాది చివరి నాటికి ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వివరించింది. టర్కీలోని అంటాల్యాలో శుక్రవారం ప్రారంభమైన ఐక్యరాజ్యసమితి 31వ వాతావరణ సదస్సు(కాప్-31)లో డబ్ల్యూఎంవో ఈ నివేదికను విడుదల చేసింది. "సముద్రాల ఉష్ణోగ్రతలు కూడా గత పది సంవత్సరాలుగా రికార్డులను బద్దలు కొడుతున్నాయి." అని డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టో సాలో తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్‌నినో అత్యంత బలమైందని, దీని కారణంగా సముద్రాల నుంచి విడుదలవుతున్న వేడిగాలులతో 2027లోనూ ఉష్ణోగ్రతలు భారీగా ఉండనున్నాయని అంచనా వేసినట్టు సెలెస్టో పేర్కొన్నారు.

కొత్త పాస్‌పోర్ట్ కోసం హసీనా దరఖాస్తు

న్యూఢిల్లీ : భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి తన దేశం వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందులోభాగంగా కొత్త పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు పత్రం(ఎన్ఐడీ) కోసం దరఖాస్తు చేశారు. ఢాకా ఆందోళనల నేపథ్యంలో 2024 ఆగస్టులో హసీనా బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు రావడంతోనే, ఆమె జాతీయ గుర్తింపు, పాస్‌పోర్టులను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది. అయితే, హసీనాకు పాస్‌పోర్టు లేక ట్రావెల్ డాక్యుమెంట్లను జారీచేసే ప్రసక్తే లేదని, ఆ దేశ విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రి కబీర్ స్పష్టం చేశారు. "హసీనాను భారత్ మాకు అప్పగించాల్సిందే. నేరస్థుల అప్పగింత ఒప్పందంలోని నిబంధనలను భారత్ పాటించాలి. పాస్‌పోర్టు తీసుకుని రావడం కాదు, న్యాయ విచారణను ఎదుర్కొనేందుకు మాత్రమే ఆమె బంగ్లాదేశ్‌కు రావాలి" అని కబీర్ స్పష్టం చేశారు.

ఈ ఎన్నికలు నిజాయతీగానే జరిగాయా?

ముందస్తు ఓటింగ్‌లో ఒకేసారి భారీగా ఓట్లు

ఓటర్ల కంటే ఓటింగ్ యంత్రాలే ఫలితాలను శాసించాయి.. 'ట్రూత్ సోషల్'లో ట్రంప్

వలసదారులపై అంత కఠినంగా ఉండాల్సింది కాదంటూ పశ్చాత్తాపం

డెమోక్రాట్లతో కలిసి పనిచేస్తానని ప్రకటన

వాషింగ్టన్ : అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో ఊహించని పరాభవం ఎదుర్కొన్న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. తొలిసారిగా ఆ ఎన్నికల విశ్వసనీయతపైనే పలు సందేహాలు వ్యక్తం చేశారు. సోమవారం తన ట్రూత్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులో ఆయన 'ఈ ఎన్నికలు నిజయాతీగా జరిగాయని ఎవరైనా నమ్ముతున్నారా?' అని ప్రశ్నించారు. ఎన్నికల సర్వేలు (ఒపీనియన్ పోల్స్) ఇంత ఘోరంగా ఎలా తప్పుతాయని నిలదీశారు. ముందస్తు ఓటింగ్‌లో ఒకేసారి పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదయ్యాయని.. దీంతో ఓటింగ్ శాతం ఎంతున్నా, విజయం సాధించడం అసాధ్యంగా మారిందన్నారు. ఓటర్ల కంటే ఓటింగ్ యంత్రాలే ఫలితాలపై ఎక్కువ ప్రభావం చూపించాయన్నారు. మొదటి విడత అధ్యక్ష పదవీకాలం అనంతరం జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలైనప్పుడు కూడా, ట్రంప్ ఇదే మాదిరి సందేహాలు లేవనెత్తడం గమనార్హం.

అలా వ్యవహరించాల్సింది కాదేమో..

తమ వలస విధానాలు (ఇమిగ్రేషన్) మరీ కఠినంగా ఉ న్నాయని, అలా ఉండాల్సింది కాదని డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. రానున్న రోజుల్లో డెమోక్రాటిక్ పార్టీతో కలసి పనిచేయడానికి తాను సిద్ధమని ప్రకటించారు. ఆదివారం రాత్రి ప్రసారమైన సీబీఎస్ మీడియా 60 మినిట్స్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడారు. ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను వివరించారు. ఓటర్ బ్యాలెట్‌పై తన పేరు లేకపోవడంతో.. తన ప్రచార సభల్లో కనిపించిన ఉ త్సాహాన్ని, తనపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులకు బదిలీ చేయలేకపోయాయని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికను కూడా ఆయన తప్పుబట్టారు. తన నాయకత్వంలో అభ్యర్థులు ప్రచారం చేయలేదన్నారు. ఇరాన్‌తో యుద్ధం, గ్యాస్ ధరలు పెరగడం, ఇజ్రాయెల్ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కూడా రిపబ్లికన్ల పేలవ ప్రదర్శనకు కారణాలుగా పేర్కొన్నారు. "సరిహద్దులను మూసివేసినందుకు మాకు 'ఏ ప్లస్' మార్కులు వచ్చాయి. అలాగే నేరగాళ్లని దేశం నుంచి పంపించి వేసినందుకు కూడా ఎక్కువ మార్కులే పడ్డాయి. ఏవో చిన్న ఉ ల్లంఘనలతో, దేశంలోకి వచ్చి మంచి ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా ఇబ్బంది పెట్టడం మాకు నష్టం చేసింది. అలాంటి వారిని దేశం నుంచి పంపేయాలని కొంతమంది భావిస్తుంటే.. మంచి కంపెనీల్లో పనిచేస్తూ, పన్నులు కడుతున్న వారిని ఉండనివ్వాలి కదా! అని మరి కొంత మంది అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని అడ్డుకున్నానని పునరుద్ఘాటించారు. మరణానంతరం స్వర్గానికి వెళ్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇరాన్ వైఖరిని బట్టి యుద్ధంపై నిర్ణయం

హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, అణు కార్యక్రమంపై చర్చల్లో పురోగతి ఉంటే ఇరాన్‌పై తిరిగి యుద్ధం చేయాల్సిన అవసరం ఉండబోదని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. బలమైన ఒప్పందంపై వారు సంతకం చేస్తారా? లేదా? అనే దానిపై తమ నిర్ణయం ఆధారపడి ఉంటుందని సీఎన్ఎన్ న్యూస్‌తో మాట్లాడుతూ తెలిపారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

స్వాతంత్ర్య సమరయోధుడికి సముచిత గౌరవం

శాలిగౌరారం ప్రాజెక్టుకు చామల యాదగిరి రెడ్డి పేరు పెట్టాలి : ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత చామల యాదగిరి రెడ్డి పేరును నామకరణం చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన మంత్రికి లేఖ రాశారు. లేఖలో ఎంపీ పేర్కొన్న వివరాల ప్రకారం.. చామల యాదగిరి రెడ్డి 1922లో శాలిగౌరారం మండలంలో జన్మించారు. 1944-48 మధ్య గ్రంథాలయోద్యమం, నిజాం వ్యతిరేక పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 1950లో నాసిక్ జాతీయ కాంగ్రెస్ సదస్సుకు ప్రతినిధిగా హాజరయ్యారు. 1953లో స్వామి రామానంద తీర్థ వల్లేపల్లి ఆశ్రమ శిబిరంలో పాల్గొన్నారు. ఆచార్య వినోభా భావే వెంట భూదానోద్యమ పాదయాత్ర చేశారు. 1959-70 వరకు నకిరేకల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా, తాలూకా కాంగ్రెస్ కార్యదర్శిగా, న్యూఢిల్లీ సహకార సదస్సు ప్రతినిధిగా సేవలందించారు. 1970-80 వరకు నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా, 1981-96 వరకు గ్రామ సర్పంచ్ గా ప్రజలకు విశేష సేవలందించారు. 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ చేతుల మీదుగా స్వాతంత్ర్య సేనాని పథకాన్ని అందుకున్నారు. 1997లో నల్లగొండ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తన సొంత మండలమైన శాలిగౌరారం ప్రాజెక్టు కోసం ఆయన ఎంతో కష్టపడ్డారని, అధికారులు, నాయకులతో మాట్లాడి ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందించారని ఎంపీ లేఖలో గుర్తు చేశారు. 80, 90 ఏళ్ల వయసులో కూడా కాలినడకన ప్రాజెక్టు నింపుటకు కృషి చేశారని తెలిపారు. 2018 మే 7న యాదగిరి రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శాలిగౌరారం ప్రాజెక్టుకు శ్రీ చామల యాదగిరి రెడ్డి ప్రాజెక్టుగా నామకరణం చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ఎంపీ ఈ లేఖలో ప్రస్తావించారు. ఆ మహనీయుడి సేవలకు గుర్తింపుగా వెంటనే శాలిగౌరారం ప్రాజెక్టుకు శ్రీ చామల యాదగిరి రెడ్డి పేరు పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు.

అన్నదానం, గొప్ప పుణ్యకార్యం: డిఎస్పీ



ప్రజా దీవెన కోదాడ: నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులకు 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని సేవ భావంతో స్వాములకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమానమన్నారు. సమాజంలో దైవచింతన, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాములకు ఆకలి తీర్చే అన్నదాన సేవలు ప్రశంసనీయమన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

తొగర్రాయి పంచాయతీ వినూత్న నిర్ణయం!

గ్రామ పంచాయతీ సహకారంతో సిబ్బందికి ప్రమాద బీమా సౌకర్యం



ప్రజా దీవెన, కోదాడ : మండలం పరిధిలోని తొగర్రాయి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమం కోసం గ్రామ సర్పంచ్ లిక్కి గుర్వమ్మ వెంకటయ్య తీసుకున్న నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ పంచాయతీ సహకారంతో సిబ్బంది అందరికీ పోస్టాఫీస్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. పోస్టాఫీస్ అందిస్తున్న ప్రమాద బీమా పథకం కింద కేవలం రూ.750 ప్రీమియంతో రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టారు. సిబ్బంది భద్రతతో పాటు, ప్రమాదవశాత్తు ఏదైనా అనుకోని ఘటన జరిగితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి జి. నరేందర్ రెడ్డి, బిల్ కలెక్టర్ కరుణాకర్, గ్రామ పోస్ట్ మాస్టర్ (డీవీ) చింతల రాకేష్, ×దీజ కందుకూరి స్వరూప పాల్గొన్నారు. కార్యక్రమఃఃపై ఇతర గ్రామ పంచాయతీలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ శాఖల్లో కుమ్మక్కుతో భారీ మోసం గుట్టురట్టు

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో కారుణ్య ఉద్యోగం, ఉద్యోగి మరణించిన తేదీని మార్చి తప్పుడు రికార్డుల సృష్టి

కుటుంబ సభ్యులు, మున్సిప ల్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహా 14 మంది అరెస్ట్

రూ.13 లక్షలకు ఒప్పందం

రూ. 5 లక్షల నగదు స్వాధీనం

వెల్లడించిన నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



ప్రజా దీవెన, నల్లగొండ: ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏకంగా ఓ ఉద్యో గి మరణించిన తేదీనే మార్చే శా రు విధుల్లో ఉండగానే మరణిం చినట్లు నకిలీ రికార్డులు సృష్టిం చి, ఆయన కుమారుడికి కారు ణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన భారీ మోసం నల్లగొండ జిల్లాలో వెలుగుచూ సింది. కుటుంబ సభ్యులు, బం ధువులు, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన కొంద రు అధికారులు, సిబ్బంది కుమ్మ క్కై సాగించిన ఈ అక్రమ వ్యవ హారాన్ని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మొత్తం 14 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరి చినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.

విధుల్లో ఉండగానే చనిపోయినట్లు రికార్డులు

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పని చేసిన చామకూరి వెంకటేశ్వర్లు 2025 మే 31న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో బాధప డుతూ అదే ఏడాది నవంబర్ 17 న మరణించారు. అయితే ఆయ న మరణాన్ని ఆసరాగా చేసుకు న్న కొందరు, ఆయన విధుల్లో ఉండగానే 2025 మే 28న మర ణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించేందుకు కుట్ర పన్నారు. ఈ తప్పుడు పత్రాలతో కుమా రుడు చామకూరి రాజుకు కారు ణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలన్నదే వారి అసలు లక్ష్యంగా పోలీసులు గుర్తించారు.

రూ.13 లక్షలకు బేరం.. ఆధార్ చిరునామా మార్పు

ఈ అక్రమ వ్యవహారంలో మృతు డి భార్య వసంత, కుమారుడు రాజు, బంధువులు, సంబంధిత శాఖల సిబ్బంది కీలక పాత్ర పో షించినట్లు పోలీసుల విచారణ లో వెల్లడైంది. ణవీనూ కార్యాల యంలో పనిచేస్తున్న జజ పోలె రంజిత్ కుమార్‌ను సంప్రదించి రూ.13 లక్షలకు ఒప్పందం కు దు ర్చుకున్నట్లు దర్యాప్తులో తేలిం ది.ముందుగా మృతుడి ఆధార్ కార్డులో చిరునామాను మార్చి, నల్లగొండ పట్టణంలోని చైతన్య పురి కాలనీలో నివసిస్తున్నట్లు త ప్పుడు వివరాలు నమోదు చేశా రు. అనంతరం ఈ వివరాల ఆ ధారంగా మున్సిపాలిటీ నుంచి న కిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందినట్లు పోలీసులు గుర్తించా రు.

రెండు శాఖల్లోనూ తప్పుడు పత్రాల వ్యవహారం

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం త యారీ నుంచి కారుణ్య నియామ కం వరకు పలుస్థాయిల్లో అక్రమా లు జరిగినట్లు పోలీసుల దర్యా ప్తులో బయటపడింది. మున్సిప ల్ శాఖలోని వార్డు ఆఫీసర్, శా నిటరీ ఇన్‌స్పెక్టర్, మీ సేవా కేంద్ర నిర్వాహకుడు తదితరులు నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరిం చినట్లు గుర్తించారు.అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులు తప్పు డు విచారణ నివేదికలు రూ పొం దించి, సంబంధిత ఫైళ్లను ముం దుకు పంపినట్లు వెల్లడైంది. ఈ పత్రాల ఆధారంగా చామకూరి రాజుకు దామరచర్ల ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో కారుణ్య నియా మకం కింద ఉద్యోగం కల్పించా రు.పోలీసులు దర్యాప్తులో భా గంగా రూ.5 లక్షల నగదు, ఒక కంప్యూ టర్, ఒక ప్రింటర్, 12 సె ల్‌ఫోన్లు, మృతు డు వెంకటేశ్వర్లు ఫొటోను స్వాధీనం చేసుకున్నా రు.

కమిషనర్ ఫిర్యాదుతో గుట్టు ర ట్టు

నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు నవం బర్ 4, 2026న నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు న మోదు చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో ప్ర త్యేక బృందాలు దర్యాప్తు చేప ట్టాయి. వన్‌టౌన్ ఇన్‌చార్జ్ సీఐ కె. ఆది రెడ్డి, రూరల్ ఎస్ఐ బి. శివప్రసాద్, టూటౌన్ ఎస్ఐ డి. సైదాబాబు, వన్‌టౌన్ ఎస్ఐలు ఎన్. వెంకట్ నారాయణ, జె. సైదులు తదితరులు సమన్వ యంతో విచారణ జరిపి అక్రమ వ్యవహారాన్ని వెలుగులోకి తె చ్చారు.

పరారీలో ఇద్దరు నిందితులు

ఈ కేసులో మొత్తం 16 మందిని నిందితులుగా గుర్తించగా, వారి లో 14 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్ద రు నిందితులు పరారీలో ఉన్న ట్లు వెల్లడించారు. వారిని పట్టుకు నేందుకు చర్యలు కొనసాగుతు న్నాయి.ప్రభుత్వ ఉద్యోగ నియా మకాల్లో పారదర్శకతకు తూట్లు పొడుస్తూ, నకిలీ ధ్రువీకరణ ప త్రాలతో ఉద్యోగం పొందేందుకు సాగించిన ఈ కుట్ర ప్రభుత్వ శాఖల్లో కలకలం రేపుతోంది. ఇచ్చిన వివరాల ప్రకారం 16 మందిని నిందితులుగా పేర్కొన గా, 14 మంది అరెస్టయ్యారు. అందులో ఇద్దరు పరారీలో ఉ న్నారు. ప్రచురణకు ముందు ఈ వివరాలను పోలీసుల అధికారిక ప్రకటనతో మరోసారి నిర్ధారించండి.

ఇసుక రీచ్ అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి

కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల ధర్నా



శాలిగౌరారం : మూసీ నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే అరికట్టాలని, ఇసుక రీచ్ సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం చిత్తలూరు, సూర్యాపేట జిల్లా నాగారం మండలం పేరబోయినగూడెం గ్రామాల మధ్య మూసీ నదిలో ఇసుక రీచ్ ఉంది. పేరబోయినగూడెం ఇసుక రీచ్ ట్రాక్టర్ యజమానులు నిర్ణీత పరిధి దాటి చిత్తలూరు గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత 2 నెలల నుంచి సరిహద్దులు దాటి జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే అడ్డుకోవాలని రెవిన్యూ, మైనింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక తరలింపు విషయంలో రెండు గ్రామాల ప్రజల మధ్య రోజురోజుకు ఘర్షణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ చొరవ తీసుకొని మూసీ నదిలో రెండు గ్రామాల మధ్య సరిహద్దులు ఏర్పాటు చేసి, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, చిత్తలూరు సర్పంచ్ గిరిగాని వెంకన్న, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి కుమార్, నాయకులు దాసరి వెంకన్న, దాసరి దేవచిత్తం, ఎర్ర సైదులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపు కాంట్రాక్టు రద్దు చేయాలి

కలెక్టర్ కు గ్రామ పంచాయితీ పాలకవర్గం వినతి



శాలిగౌరారం, నవంబర్ 9 : తమ గ్రామ పంచాయతీ పరిధిలోని మూసీ ముంపు వ్యవసాయ భూమిలో ఉన్న ఇసుకను అర్వపల్లి మండలం ఉయ్యాలవాడ గ్రామం పేరుతో అక్రమంగా తరలిస్తున్న ఇసుక కాంట్రాక్టును వెంటనే రద్దు చేయాలని కోరుతూ శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామ పంచాయతీ పాలకవర్గం నల్లగొండ జిల్లా కలెక్టర్ ను కలిసి మెమొరాండం సమర్పించింది.

ఈ సందర్భంగా సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుల్తాన్ యల్లయ్య పాలకవర్గ సభ్యులందరూ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తమ గ్రామ పరిధిలోని మూసీ ముంపు భూముల్లోని ఇసుకను వేరే గ్రామం పేరుతో తరలించడం అక్రమమని, దీని వల్ల తమ గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

అక్రమ ఇసుక తరలింపును వెంటనే నిలిపివేసి, సంబంధిత కాంట్రాక్టును రద్దు చేసి, గ్రామానికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ సుమలత-శ్రీనివాస్ తెలిపారు.

పీఎంశ్రీ రాష్ట్ర స్థాయి కబడ్డీలో మెరిసిన వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు

నల్గొండ జిల్లాకు ప్రథమ బహుమతి సాధించడంలో కీలకపాత్ర



శాలిగౌరారం : హైదరాబాద్ గండిపేటలోని తెలంగాణ పోలీస్ అకాడమి లో ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించిన పీఎంశ్రీ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో నల్లగొండ జిల్లా శాలిగౌరారం వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ టోర్నమెంట్ లో తెలంగాణలోని 33 జిల్లాల నుంచి బాల, బాలికలు పాల్గొన్నారు. వీరిలో వల్లాల మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న షేక్ నస్రీన్, తిరుపతి ఉషశ్రీ, షేక్ నజీమాబీ, 9వ తరగతి చదువుతున్న షేక్ రెహనా నల్గొండ జిల్లా తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. వీరి ప్రతిభతో నల్గొండ జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి సాధించడంలో ఈ విద్యార్థులు కీలకపాత్ర పోషించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, మోడల్ స్కూల్ పీడీ మల్లేష్ ను, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

నేటి నుంచే పుణ్య కార్తీక మాసం ప్రారంభం

కిటకిట లాడనున్న శివాలయాలు

నవంబర్ 10 నుండి డిసెంబర్ 8 వరకు పుణ్య కార్తీక మాసం

శివాలయాల్లో శివాభిషేకాలు ప్రారంభం

నవంబర్ 24న మహా కార్తీక పౌర్ణమి - త్రిపుర పౌర్ణమి

శ్లోకం

న కార్తిక మాసం మాసో నా కృతేన సమం యుగం
నవేద సదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమం

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి ఇతర నదేదీ లేదు అని స్కంద పురాణం చెబుతోంది. అంతటి మహిమాన్వితమైన కార్తీక మాసం రేపు అనగా నవంబర్ 10, 2026 నుంచి ప్రారంభమై డిసెంబర్ 8, 2026 వరకు కొనసాగనుంది. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. ముఖ్యంగా సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. హరి, హరులకు అత్యంత ప్రీతికరమైన మాసం కావున, ఈ మాసంలో శివకేశవులను కొలిచి తరిస్తే వారి శుభ అనుగ్రహం పొందవచ్చని పురాణాలు తెలుపుతున్నాయి.

ముఖ్యమైన తేదీలు

కార్తీక మాసం నవంబర్ 10న ప్రారంభమై డిసెంబర్ 8న ముగుస్తుంది. ఈ మాసంలో నాగుల చవితి నవంబర్ 12న వస్తుంది. కార్తీక సోమవారాలు నవంబర్ 16, నవంబర్ 23, నవంబర్ 30 మరియు డిసెంబర్ 7 తేదీలలో వస్తాయి. క్షీరాబ్ధి ద్వాదశి నవంబర్ 22న, మహా కార్తీక పౌర్ణమి నవంబర్ 24న జరుపుకోనున్నారు.

దీపారాధనకే విశేష ప్రాముఖ్యం

ఈ మాసంలో ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును. శివ, విష్ణు దేవాలయాలు రెండింటా దీపాలు వెలిగిస్తారు. విష్ణు ఆలయాల్లో గోపురం మీద, ధ్వజస్తంభం ఎదుట, తులసికోట దగ్గర, ఉసిరికాయల మీద, బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలు వెలిగించాలి. శివాలయాల్లో ధ్వజస్తంభం మీద నందాదీపం పేరుతో అఖండదీపాన్ని, ఆకాశదీపం పేరుతో ఎత్తైన ప్రదేశాల్లో భరిణలతో వేలాడదీస్తారు. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి చెరువులలో, నదులలో విడిచిపెడతారు. వైజ్ఞానిక పరంగా ఆలోచించినా ఈ కార్తీక దీపాల నుంచి వచ్చే వాయువుల వల్ల వాతావరణంలో కాలుష్యం తగ్గి, వాతావరణ శుద్ధి అవుతుంది. తద్వారా మనకు ఆరోగ్యం చేకూరుతుంది.

స్నాన నియమం

ఏ నది తనకు దగ్గరలో ఉంటే ఆ నదిలో ప్రాతఃకాలమున స్నానము చేయవలయును. నదులు అందుబాటులో లేనప్పుడు నూతి దగ్గరగాని, చెరువునందు గాని స్నానము చేయవచ్చును. అప్పుడు ఈ క్రింది శ్లోకమును చదివి స్నానమాచరించవలెను. గంగేచ యమునే చైవా గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

కార్తీక పౌర్ణమి మహిమ - నవంబర్ 24

కార్తీక మాసములో వచ్చే పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనది. ఆ రోజున శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు దరి చేరుతాయి. మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించినట్లైతే కోటి జన్మల పుణ్య ఫలం ప్రాప్తిస్తుందని విశ్వాసం. ఈ రోజున



కేదారేశ్వర వ్రతమును, భక్తేశ్వర వ్రతమును చేసినట్లయితే స్త్రీలకు సౌభాగ్యం కలుగుతుంది. దేవాలయాల్లో సహస్ర లింగార్చన, మహా లింగార్చనలు చేసిన వారికి సర్వశుభాలు ప్రాప్తిస్తాయని పురాణ వచనం. ఈ రోజున సన్నిహితులకు కార్తీక పురాణ పుస్తకాలను శుభాకాంక్షలు తెలుపుతూ అందజేయుట వలన పుణ్యం లభిస్తుంది. మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పము, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇవ్వడం మంచిది.

పురాణ కథ: భక్తితో మృత్యువును గెలిచిన మార్కండేయుడు ఇది ప్రాచుర్యంలోకి రావడానికి ఒక కథ ఉంది. పాండ్యుడు, కుముద్వతి దంపతులు సంతానార్థం శివుని ఆరాధించి ప్రత్యక్షం చేసుకున్నారు. వారు చేసిన ఆరాధనలోని చిన్న లోపం వల్ల సరైన వరం ఇవ్వలేకపోయాడట శివుడు. అందుకే 'అల్పాయుష్కుడు, అతిమేధావి అయిన కొడుకు కావాలా... పూర్ణాయుష్కురాలు, విధవ అయిన కుమార్తె కావాలా' అని అడిగితే - కుమారుణ్ణే కోరుకున్నారా దంపతులు. వివాహమైన కొన్నాళ్లకే భర్తకోసం యమభటులు వచ్చేసరికి విషయం తెలుసుకుందా సాధ్వి. తక్షణమే తన భక్తి ప్రభావంతో శివుని ప్రార్థించి ప్రత్యక్షం చేసుకుని భర్తను పూర్ణాయుష్కుడిగా మార్చుకునే వరం పొందిందని పురాణ కథనం.

త్రిపుర పౌర్ణమి కథ

ఈ పౌర్ణమికి త్రిపుర పూర్ణిమ అని మరొక పేరు. తారకాసురుడి ముగ్గురు కుమారులు బ్రహ్మను మెప్పించి, ఎక్కడికైనా స్వేచ్ఛగా సంచరించగలిగే మూడు పురాలను వరంగా పొందారు. ఎవరివల్లా మరణం లేకుండా వరం కోరారు. అది సాధ్యం కాదన్నాడు బ్రహ్మ. అలాగైతే రథంకాని రథంమీద, విల్లుకాని విల్లుతో, నారికాని నారి సారించి, బాణంకాని బాణం సంధించి, మూడు నగరాలూ ఒకే సరళరేఖలోకి వచ్చాక ఒకే బాణంతో ముగ్గురినీ ఏకకాలంలో కొడితేనే మరణం సంభవించేలా వరం కోరారు. ఇవ్వక తప్పలేదు బ్రహ్మకు. ఆ వర బలంతో పట్టణాలతో సహా సంచారం చేస్తూ లోకాలన్నింటా కల్లోలం సృష్టిస్తున్నారు. వివిధ లోకవాసులు బ్రహ్మకు మొర పెట్టుకున్నారు. వరం ఇచ్చింది తానే కాబట్టి ఏమీ చేయలేనన్నాడు. విష్ణువు దగ్గరకు వెళ్లి రక్షమని ఉపాయం చెప్పాడు. విష్ణువు కూడా తనకా శక్తి లేదని, వారిని వెంటపెట్టుకుని శివుడి దగ్గరకు వెళ్లాడు. దేవతలందరూ సహకరిస్తే తానీ పని చేయగలనన్నాడు శివుడు. ఆ మాటతో భూమి రథం కాని రథంగా మారింది. మేరు పర్వతం విల్లుకాని విల్లుగా, ఆదిశేషువు అల్లెతాడు కాని అల్లెతాడుగా, శ్రీమహావిష్ణువు బాణం కాని బాణంగా మారారు. వీరందరి సమాహార శక్తితో శివుడు త్రిపురాసురులను సంహరించాడని, అందువల్ల ఈ పేరు వచ్చిందని పురాణ కథనం. అందుకే కార్తీక పౌర్ణమి రోజున శివాలయాల్లో జ్వాలా తోరణం నిర్వహిస్తారు. అయ్యప్ప దీక్ష ఈ నెలలో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది.

ఐపీఎస్ అధికారి తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆరు నెలల జైలు శిక్ష

కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనపై తె లంగాణ హైకోర్టు సంచలన తీర్పు



ప్రజా దీవెన, హైదరాబాద్: న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి ఉన్నతాధికారు లైనా శిక్షకు గురికావాల్సిందేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసిం ది. కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూ ర్వకంగా ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారా యణరెడ్డికి ఆరు నెలల సాధార ణ కారాగార శిక్ష విధిస్తూ సంచల న తీర్పు వెలువరించింది. అంతే కాకుండా రూ. 2 వేల జరిమానా కూడా విధించింది. జస్టిస్ కె. ల క్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిం ది. అయితే, తీర్పుపై అప్పీలు చే సుకునేందుకు వీలుగా శిక్ష అమ లును నాలుగు వారాల పాటు నిలిపివేసింది.

అసలు వివాదం ఏమిటంటే?

రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సె క్షన్ 22-A ప్రకారం నిషేధిత ఆస్తు ల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్ల ను తొలగించాలంటూ బాధితు లు హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణ యం తీసుకోవాలని 2025 ఆగ స్టులో న్యాయస్థానం జిల్లా కలె క్టర్‌ను ఆదేశించింది. కోర్టు నిర్దే శించిన ప్రకారం 60 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే గడువు ముగిసినా కలె క్టర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో బాధితులు 20 25 అక్టోబర్ 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పి టిషన్ దాఖలైన తర్వాతే అధి కార యంత్రాంగం స్పందించింది. బాధితులకు నోటీసులు జారీ చేసి 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించింది. అనం తరం జూలై 8న మరోసారి తిర స్కరణ ఉత్తర్వులు జారీ చేసిం ది.

కోర్టు ఆగ్రహం.. కలెక్టర్‌కు శిక్ష!


న్యాయస్థానం విధించిన గడువు లోగా స్పందించకుండా, కోర్టు ధి క్కరణ పిటిషన్ దాఖలైన తర్వా త మాత్రమే నిర్ణయం తీసుకోవ డంపై ధర్మాసనం తీవ్ర అభ్యంత రం వ్యక్తం చేసింది. న్యాయస్థా నం ఆదేశాలను అమలు చేయ డంలో ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు నిర్ధారించింది. ఐపీఎస్ స్థాయి ఉన్నతాధికారి సైతం న్యాయస్థానం ఉత్తర్వు లను బేఖాతరు చేయడం సమ ర్థనీయం కాదని స్పష్టం చేస్తూ కలెక్టర్ సి. నారాయణరెడ్డికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించింది. అ యితే అప్పీలు చేసుకునేందుకు నాలుగు వారాల గడువు కల్పి స్తూ శిక్ష అమలును తాత్కాలి కం గా నిలి పివేసింది. న్యాయస్థానం ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వ హిస్తే ఉన్నతాధికారులకూ చట్టం నుం చి మినహాయింపు ఉండ ద నే విషయాన్ని ఈ తీర్పు మరో సారి స్పష్టం చేసింది.

ఢిల్లీలో కాలుష్య భూతం

దీపావళి వేళ విషతుల్యంగా మారిన దేశ రాజధాని గాలి, అర్ధ రాత్రి ఏకంగా 1,760 ఏక్యూఐ

ప్రపంచంలోనే అత్యంత కాలు ష్య నగరాల జాబితాలో ఢిల్లీ గ్రాప్-3 ఆంక్షలు అమలు





ప్రజా దీవెన, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీపావళి వేడుకల అనంతరం గాలి నాణ్యత ఒక్కసారిగా క్షీణించడంతో నగరంలో ప్రమాద ఘంటికలు మో గుతున్నాయి. బాణసంచా కాల్చడం, గాలుల వేగం తగ్గిపోవడం వంటి కారణాలతో విషపూరిత కాలుష్య కణాలు వాతావరణం లో పేరుకుపోయాయి. అర్ధరాత్రి సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (AQI) ఏకంగా 1,760కు చేరినట్లు గణాంకాలు వెల్లడించాయి. తెల్లవారుజామున 4.30 గంటల సమయానికి ఈ తీవ్రత 1,326కు తగ్గినప్పటికీ పరిస్థితి ఆందోళనకరంగానే కొనసాగింది. ప్రస్తుతం ఢిల్లీ సగటు AQI 373 గా నమోదైంది. సోనియా విహార్‌లో అత్యధికంగా 463 AQI న మోదుకాగా, బురారీ క్రాసింగ్‌లో 452, జహంగీర్‌పురిలో 447గా నమోదైంది. గాలిలో కాలుష్య తీ వ్రత పెరగడంతో ప్రజలు శ్వాస కోశ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గ్రాప్-3 ఆంక్షలు అమలు

కాలుష్య నియంత్రణలో భాగంగా ఢిల్లీలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (GRAP) మూడో దశ ఆంక్ష లను అమలు చేస్తున్నారు. నిర్మా ణ పనులపై పరిమితులు విధిం చడంతో పాటు పాత వాహనాల రాకపోకలపైనా ఆంక్షలు కొనసా గుతున్నాయి. దీపావళి సంబరా ల తర్వాత ఢిల్లీ వాతావరణం వి షతుల్యంగా మారడం ప్రజల్లో తీ వ్ర ఆందోళన కలిగిస్తోంది. కాలు ష్య నియంత్రణ చర్యలు మరింత కఠినంగా అమలు చేయాల్సిన అ వసరం ఉందని పర్యావరణ నిపు ణులు సూచిస్తున్నారు.

శాలిగౌరారంలో ఘనంగా దీపావళి వేడుకలు

శాలిగౌరారం: శాలిగౌరారం మండలంలో దీపావళి పండుగ వేడుకలు భక్తి శ్రద్ధలతో, అత్యంత ఘనంగా జరిగాయి. చీకటిని తరిమి వెలుగులు నింపే ఈ పండుగను మండల ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచే మహిళలు సోములు జరుపుకున్నారు. ఇళ్లను శుభ్రం చేసి, ముగ్గులతో అలంకరించి, దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. లక్ష్మీదేవిని భక్తితో పూజించి, కుటుంబ క్షేమం, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. సాయంత్రం కాగానే మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వీధి దీపకాంతులతో వెలిగిపోయింది. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఇళ్ల ముందు నిలబడి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, లక్ష్మీ బాంబుల మోతలతో ఆకాశం రంగురంగుల వెలుగులతో నిండిపోయింది. పిల్లల కేరింతలు, పెద్దల నవ్వులతో శాలిగౌరారం మండలమంతా పండుగ వాతావరణం నెలకొంది.

సూర్యాపేట జిల్లాలో విషాదం

కోదాడలో ఘోర రోడ్డు ప్రమాదం, ఇద్దరు యువకులు దుర్మరణం

ప్రజా దీవెన, కోదాడ: సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిం ది. తమ్మర గ్రామ శివారులో వే గంగా వచ్చిన డీసీఎం వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఇ ద్దరు యువకులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమా దంలో అనంతగిరి మండలం కొ త్తగూడెం గ్రామానికి చెందిన భూ క్య నవీన్, భూక్య ప్రసాద్ ప్రాణా లు కోల్పోయారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ప్ర మాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని ఈ ఘటనతో కొత్త గూడెం గ్రామంలో విషాదఛాయ లు అలుముకున్నాయి. ప్రమాదా నికి సంబంధించిన పూర్తి వివరా లు తెలియాల్సి ఉంది.

మధ్యప్రదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం, ఒకే కుటుంబంలో ఆరుగురి సజీవ దహనం

కట్నీ జిల్లాలో బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

-మూడంతస్తుల భవనానికి వ్యాపించిన మంటలు

ప్రజా దీవెన, మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదం చో టుచేసుకుంది. బాణసంచాదు కాణంలో చెలరేగిన భారీ అగ్నికీ లలు ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి ప్రాణాలను బలిగొన్నా యి. మృతుల్లో కేవలం రెండు నె లల పసికందు కూడా ఉండటం అందరినీ కలచివేస్తోంది. కట్నీ జిల్లా బర్హీ ప్రాంతంలోని ఓ బాణ సంచా దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బాణసం చా నిల్వలు ఉండటంతో అగ్నికీ లలు వేగంగా వ్యాపించి మూడు అంతస్తుల భవనాన్ని చుట్టుము ట్టాయి. దీంతో భవనంలో ఉన్న వారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు హు టాహుటిన ఘటనా స్థలానికి చే రుకుని సహాయక చర్యలు చేప ట్టారు. భవనంలో చిక్కుకున్న వా రిని వెలికితీసేందుకు జేసీబీ యంత్రంతో గోడను కూల్చివేశా రు. అనంతరం శిథిలాల మధ్య నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృత్యువాత పడటం స్థానికంగా తీవ్ర విషా దా న్ని నింపింది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యా ప్తు చేపట్టారు.

వేముల గోపీనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసి ఆశీర్వాదం



శాలిగౌరారం : తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారుడు, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల గోపీనాథ్ జన్మదినం సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేతను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్నేహితులు, ఆత్మీయులు, పెద్దలు పలువురు వేముల గోపీనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజా సేవలో ముందుకు సాగాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలువురు పెద్దలు సూచించారు. జిల్లా అధ్యక్షుడిని కలిసిన వారిలో శాలిగౌరారం మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు తోటకూరి పరుశురాం, శాలిగౌరారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంధనూరి శ్రీను, ఉప సర్పంచ్ అంబాల హరీష్, నాగార్జున, బన్నీ, వినీత్, సందీప్, శరత్ తదితరులు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి వచ్చిన 22 మంది బాధితులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ స్వయం గా పరిశీలించి, వారి సమస్యల ను విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టప రంగా, నిష్పాక్షికంగా విచారణ జ రిపి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహా లు, మోసం, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సం బంధించిన వినతులను స్వీక రించి, ప్రతి ఫిర్యాదుపై పారద ర్శకంగా విచారణ చేపట్టి బాధి తులకు న్యాయం జరిగేలా చర్య లు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటుం దని, బాధితులు తమ సమస్య ల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ప్రజాశ్రేయస్సు కోసం జెరూసలంలో ప్రత్యేక ప్రార్థనలు అభినందనీయం





ప్రజా దీవెన,నల్లగొండ టౌన్: ప్రజల శ్రేయస్సు కోసం ఏసుక్రీస్తు పవిత్ర స్థలమైన జెరూసలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఏలినో ప్రభావంతో వర్షాలు కురవక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి ఉపశమనం కలగాలని, కరువు పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ నల్లగొండ సెంచనరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు టీఎస్ క్రిస్టఫర్ జెరూసలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లోని సెంచనరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం టీఎస్ క్రిస్టఫర్, అరుణ దంపతులను బుర్రి శ్రీనివాస్ రెడ్డి గజమాల, శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాలు లేక రైతులు, సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోవాలని, కరువు పరిస్థితులను జయించేందుకు ప్రభువు ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎంసీఐఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ స్టేట్ పొలిటికల్ జనరల్ సెక్రటరీ పసల శౌరయ్య, పాస్టర్ రెవరెండ్ డాక్టర్ బంక ప్రవీణ్ కుమార్, కాలేబ్, రూపాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బక్కయ్య, చర్చి కార్యదర్శి అప్షాలూమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆనందప్రసాద్, డి. ప్రభు జ్యోతి, సుభాషిని, ఆశయ్య, ధన ప్రసన్న, ఎలిజబెత్, నాగేశ్వరరావు, ఏ. నతనీయులు, సామ్యూల్, ఏలోయా, కమలమ్మ, బెట్టి తదితరులు పాల్గొన్నారు.

11న శాలిగౌరారంలో సర్పంచుల, హెచ్ఎంల సమన్వయ సమావేశం

శాలిగౌరారం : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం శాలిగౌరారం మండలంలో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మందుల సైదులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ బుధవారం ఉ దయం 10 గంటల 30 నిమిషాలకు శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులందరూ, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పక హాజరు కావాలని మండల విద్యాశాఖ అధికారి సైదులు కోరారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: వచ్చేవారం నాటికి పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులలో 75 శాతం ఫిర్యాదులను పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అధికారులను ఆదేశించా రు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్షిం చారు.ఇప్పటివరకు జిల్లాలో ప్ర జావాణిలో వచ్చిన ఫిర్యాదులు 301 పెండింగ్ లో ఉ న్నాయని, వీటిలో వచ్చే వారం నాటికి 200 లు పరిష్కరించాలని, తదుపరి వచ్చే వారానికి మరో 100 పరి ష్కరించేలా జిల్లా అధికారులంద రూ చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. 30 రోజులకు మించి 149 ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా అధికారులు సంబంధిత సెక్షన్ల సూపరింటీం డెంట్ లతో ప్రజావాణి ఫిర్యాదు లపై ప్రత్యేకంగా సమీక్షించి వాటి ని పరిష్కరించే ఏర్పాటు చేయా లని ఆదేశించారు.గతంలో నిర్దే శించినట్లే మండల ప్రత్యేక అధి కారులువసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, ఈ నెలలో టాయిలెట్లు, భోజనం నాణ్యత, హాస్టల్ వాతావరణం పై దృష్టి సారించాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులందరికీ ఈనె లాఖరులోగా ఆధార్ కార్డుల జా రీ కార్యక్రమం పూర్తి చేయాలని, అలాగే మధ్యలో బడి మానేసిన పిల్లలందరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించే పనిని పూర్తి చేయాల న్నారు. ఎల్ నినో ను దృష్టిలో ఉంచుకొని తాగునీటికి ఇబ్బందులు లేకుండా పైపులైన్లు, చిన్న ,చిన్న మరమ్మతుల నిర్వహణ చేపట్టాలని, ప్రజలకు తాగునీటి ప్రాధాన్యత, వాన నీటి సంరక్షణ పై అవగాహన కల్పించాలని చెప్పారు. వి బి జి రాంజీ కింద మంజూరు చేసిన పనులన్నింటినీ గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన చేయూత పెన్షన్ల లో భాగంగా నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులకు పెన్షన్లు ఇవ్వరాదని అన్నారు.ఈనెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ జిల్లా సందర్శన సందర్భంగా జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించి షెడ్యూల్ తెగల వారికి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రతినెలా 5లోగా ఆ నెలలో జిల్లా అధికారులు చేసే పర్యటనల డైరీ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలకు స్పందించి వెంటనే వివరణ సమర్పించా లని, అలాగే తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి గైరహా జరైన అధికారులకు షోకాజ్ నోటీ సు జారీ చేయాల్సిందిగా కలెక్టర్ కా ర్యాలయ ఏ ఓ మోతిలాల్ ను ఆదేశించారు. కాగా ఈ సోమవా రం మొత్తం (85) మంది ఫిర్యా దుదారులు వారి దరఖాస్తులను సమర్పించగా, రెవిన్యూ శా ఖకు (39),ఇతర శాఖలకు (46) ఫి ర్యాదులు వచ్చాయి. శిక్షణ స హాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశ రథ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వ ద్ద నుండి ఫిర్యాదులు స్వీకరిం చారు.

ఈనెల 12న జిల్లాకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్

ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: ఈనెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతో తు హుస్సేన్ నల్గొండ జిల్లాకు రా నున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ యనతోపాటు, కేంద్ర గిరిజన సం క్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ అ మిత్ నిర్మల్, డైరెక్టర్ డాక్టర్ పి .క ళ్యాణ్ రెడ్డి , కన్సల్టెంట్ ఎం. కిర ణ్ కుమార్ లు కూడా వస్తున్న ట్లు తెలిపారు. వీరు 12 న ఉద యం హైదరాబాద్ నుండి బయ లుదేరి నల్గొండకు వస్తార ని,షె డ్యూల్ తెగల గ్రామాలను సంద ర్శించిన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కలెక్టర్, ఎ స్పీ, జిల్లా అధికారులతో జి ల్లా లో షెడ్యూల్ తెగల ప్రజలకు వివిధ శాఖల ద్వారా అమలు చే స్తున్న అభివృద్ధి ,సంక్షేమ కా ర్యక్ర మాలపై సమీక్ష నిర్వహిస్తా రని తెలిపారు. ఈ సందర్భంగా జాతీ య ఎ స్టీ కమిషన్ సభ్యులు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృ హంలో షెడ్యూల్ తెగల వారి నుండి విజ్ఞాపనలు కూడా స్వీ కరిస్తారని కలెక్ట ర్ వెల్లడించారు. నల్గొండలోనే రాత్రి బస చేస్తార ని,13 న సూర్యాపేట జిల్లాకు వెళ్తారని తెలిపారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా గోపగాని మాధవి పునర్నియామకం





ప్రజా దీవెన, నల్లగొండ: మహిళా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అ ధ్యక్షురాలిగా గోపగాని మాధవిని మరోసారి నియమిస్తూ పార్టీ రా ష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సోమవారం ప్రకటించారు. అదే విధంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన ఇద్ద రికీ అవకాశం కల్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా గాజుల సుక న్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేనాగమణి రెడ్డిని నియమిం చా రు. జిల్లా అధ్యక్షురాలిగా గోప గాని మాధవికి మరోసారి అవ కాశం కల్పించారు. దీంతో ఆమె కు మూడోసారి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా అవకాశం దక్కింది. 2019లో గోపగాని మా ధవి మొదటిసారిగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైంది. జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలకు రాష్ట్ర కమిటీలో ప్రాధాన్యత కల్పించారు. మహిళా కాంగ్రెస్ ను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పార్టీ నాయకత్వం ఆశిస్తుంది. తమకు కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు పార్టీ అధిష్టానానికి నూతనంగా నియమితులైన నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా గోపగాని మాధవి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా మరోసారి తనను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక కర్షక ఐక్యతనుబలోపేతం చేద్దాం

నవంబర్ 15 బహిరంగ సభలో కార్మిక వర్గం పాల్గొనాలి



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: అఖిలభారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభల సందర్భంగా నవంబర్ 15న జరుగు బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక కర్షక మైత్రిని కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యద ర్శి ఎండి సలీం లు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 15 బహిరంగ సభను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏఐకేఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతీకటిస్తూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు ఐక్య ఉద్యమాలలో కీలక భూమిక పోషిస్తున్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాయకత్వం వహించిన ఉద్యమాల పురిటి గడ్డ నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్నాయని వారు తెలిపారు ఈ మహాసభల ప్రారంభ రోజు నవంబర్ 15న ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో బహిరంగ సభ జరుగుతుందని ఆ బహిరంగ సభకు జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మహాసభల సందేశాన్ని గ్రామ గ్రామాలకు పారిశ్రామిక ప్రాంతాలకు తీసుకువెళ్లాలని వారు పేర్కొన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వలన దేశంలోని రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. పండించిన పంటకు కనీస న్యాయమైన మద్దతు ధర లభించకపోవడం వలన రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమెరికా తదిత సామ్రాజ్యవాద దేశాల ఒత్తిడికి తలకి చేసుకున్న స్వేచ్ఛ వారించే ఒప్పందాల వల్ల వ్యవసాయం కుదేలైందని అన్నారు కార్పొరేట్ కంపెనీ లాభాలు వారి ప్రయోజనాల కోసం కార్మిక సంస్కరణ పేరుతో పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చేస్తున్నారని ఆరోపించారు రైతాంగం కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు రెండు వేరువేరుగా కనిపించినప్పటికీ వాటి వెనుక ఉన్నది మాత్రం నయా ఉ దారవాద ఆర్థిక విధానాలే వాటి దోపిడీ స్వభావం మాత్రం ఒకటే వాటిని ఎదుర్కొనేందుకు కార్మికులు రైతులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు హక్కులు కాపాడుకోవడానికి అయినా కార్మిక వర్గ ఐక్యతతో మరింత పోరాటాలు ఉ ధృతం చేయడానికి కోసం రైతు మహాసభలకు కార్మిక వర్గం తమ శక్తిని ప్రదర్శించాల్సిన బాధ్యత ఉందని అందుకే 15న జరిగే బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సైదా సయ్యద్ హశం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, నల్గొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, అద్దంకి నరసింహ, గంజి రాజేష్, అనురాధ, కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కీసర ఎస్ఐ

ఛార్జిషీట్లు దాఖలు చే సేందుకు డబ్బుల డిమాండ్

నిందితుడి నుంచి నగదు స్వాధీనం.. అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు

ప్రజా దీవెన, హైదరాబాద్: అవినీ తి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు మరో పోలీస్ అధికారి చిక్కారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధి లోని కీసర పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కొండా రెడ్డి శ్రీనివాస్ రూ. 2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల కు పట్టుబడ్డారు. సోమవారం (న వంబర్ 9) సిటీ రేంజ్-2 ఏసీబీ అ ధికారులు ఈ దాడి నిర్వహించా రు.కీసర పోలీస్ స్టేషన్‌లో నమో దైన క్రైమ్ నంబర్లు 180/2026, 738/2026 కేసుల్లో ఫిర్యాదుదా రుడు నిందితుడిగా ఉన్నాడు.ఈ రెండు కేసుల దర్యాప్తును వేగం గా పూర్తి చేసి, వెంటనే ఛార్జిషీట్లు దాఖలు చేసేందుకు ఎస్ఐ రూ. 2 లక్షలు లంచంగా డిమాండ్ చేసి నట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ మొత్తాన్ని స్వీకరిస్తుండగా అధి కారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కున్నారు.

రూ.2 లక్షల నగదు స్వాధీనం

నిందిత అధికారి నుంచి లంచం సొమ్ము రూ. 2 లక్షలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. అధికారిక హోదాను దు ర్వినియోగం చేస్తూ అక్రమలబ్ధి పొందేందుకు విధులను అనుచి తంగా నిర్వహించినట్లు ప్రాథమి కంగా గుర్తించారు.

జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు

ఎస్ఐ కొండారెడ్డి శ్రీనివాస్‌ను అరె స్టు చేసిన ఏసీబీ అధికారులు, నాంపల్లిలోని ఎస్పీఈ అండ్ ఏసీ బీ కేసుల విచారణ ప్రత్యేక న్యా యస్థానంలో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం ఆదే శాల మేరకు జ్యుడీషియల్ రి మాండ్‌కు తరలించారు. ఈ వ్య వహారంపై ఏసీబీ దర్యాప్తు కొన సాగుతోంది. ఫిర్యాదుదారుడి భ ద్రత దృష్ట్యా ఆయన వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు.

ఒకవైపు గాయాలు.. మరోవైపు భారత్ జోరు

కివీస్‌కు కఠిన పరీక్ష!

2-0తో ఆధిక్యంలో గిల్ సేన.. సిరీస్ విజయం కోసం భారత్ ఆరాటం

గాయాలతో కివీస్ బౌలింగ్ బలహీనం

ఫెర్గూసన్, టిక్నర్ జట్టుకు దూరం

భారత పేసర్లే కివీస్‌కు ప్రధాన ముప్పు

బ్యాటింగ్‌లో రాణించాల్సిన టీమిండియా



న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే వరుసగా రెండు వన్డేల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. మంగళవారం జరిగే మూడో వన్డేలోనూ విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగనున్న ఈ పోరులో ఆతిథ్య న్యూజిలాండ్‌కు మాత్రం చావోరేవో పరిస్థితి. ఈ మ్యాచ్‌లో ఓడితే సిరీస్ చేజారినట్లే. మరోవైపు కీలక ఆటగాళ్ల గాయాలతో కివీస్ సతమతమవుతోంది. ఈ పరిస్థితుల్లో సొంతగడ్డపై భారత్‌ను అడ్డుకోవడం శాంట్నర్ సేనకు పెద్ద సవాలే. ఈ సిరీస్‌లో భారత బౌలర్లే ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. పేస్ దళం ధాటికి కివీస్ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. తొలి వన్డేలో 185 పరుగులకే కట్టడి కాగా.. రెండో మ్యాచ్‌లో 134 పరుగులకే కుప్పకూలింది. ముఖ్యంగా రెండో వన్డేలో గుర్నూర్ బ్రార్ 30 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బకొట్టారు. ఈసారి కూడా ఇదే జోరు కొనసాగించాలని భారత్ భావిస్తోంది. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్ విభాగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. రెండో వన్డేలో డారిల్ మిచెల్ (55), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (31) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ విఫలమవుతుండటంతో మిడిలార్డర్‌పై భారం పెరుగుతోంది. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్ ఈ మ్యాచ్‌లో బాధ్యత తీసుకోవాల్సి ఉంది. అయితే కివీస్‌కు మరో పెద్ద సమస్య గాయాలు. కుడి కాలి కండరాల గాయంతో సీనియర్ పేసర్ లాకీ ఫెర్గూసన్ చివరి రెండు వన్డేలకు దూరమయ్యాడు. రెండో మ్యాచ్‌లో హెల్మెట్‌కు బంతి తగలడంతో బ్లెయిర్ టిక్నర్ కూడా తదుపరి రెండు మ్యాచ్‌లు ఆడటం లేదు. అతడికి ఏడు రోజుల విశ్రాంతి తప్పనిసరి. దాంతో క్రిస్టియన్ క్లార్క్‌ను జట్టులోకి తీసుకున్నారు. దీంతో న్యూజిలాండ్ బౌలింగ్ విభాగం అనుభవలేమితో ఇబ్బంది పడే అవకాశముంది. భారత్ కూడా బ్యాటింగ్‌లో మెరుగుపడాల్సిన అవసరం ఉంది. తొలి వన్డేలో విరాట్ కోహ్లి 74 పరుగులతో జట్టుకు అండగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో మాత్రం టాప్ ఆర్డర్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఒక దశలో 113 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కేఎల్ రాహుల్ అజేయంగా 26 పరుగులు చేసి ఆదుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండటంతో విజయం దక్కింది. ఈసారి బ్యాటర్లు సమష్టిగా రాణిస్తే భారత్‌కు తిరుగుండదు. సొంతగడ్డపై ఆడుతున్న న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. టీ20 సిరీస్‌ను 2-3తో కోల్పోయిన కివీస్.. వన్డే సిరీస్‌లోనూ పరాభవం ఎదురుకాకుండా పోరాడాల్సిన పరిస్థితి. భారత బౌలర్ల జోరుకు కివీస్ బ్యాటర్లు అడ్డుకట్ట వేస్తారా? లేక గిల్ సేన మరో విజయంతో సిరీస్‌ను చేజిక్కించుకుంటుందా? అన్నది ఆసక్తికరం. మరోవైపు తొలి రెండు మ్యాచ్‌లకు అంతరాయం కలిగించిన వరుణుడు.. మూడో వన్డేకు సైతం ఆటంకం సృష్టించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ అంచనాలు తెలియజేస్తున్నాయి.

మ్యాచ్ వివరాలు..

మ్యాచ్: భారత్ – న్యూజిలాండ్ మూడో వన్డే
తేదీ: నవంబర్ 10, మంగళవారం
సమయం: ఉదయం 7.30 గంటలకు (భారత కాలమానం)
వేదిక: సెడ్డన్ పార్క్, హామిల్టన్ ప్రత్యక్ష ప్రసారం: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లైవ్ స్ట్రీమింగ్: సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్

ఐపీఎల్‌కు ఐసీసీ విండో అక్కర్లేదు

షెడ్యూల్ మార్చాల్సిందే: లలిత్ మోదీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వ్యవస్థాపకుడు లలిత్ మోదీ, ఈ మెగా టోర్నమెంట్ నిర్వహణపై మరోసారి తనదైన శైలిలో సంచలన ప్రతిపాదనలు చేశాడు. ప్రస్తుతం మార్చి-ఏప్రిల్ నెలల్లో జరుగుతున్న ఐపీఎల్‌ను, తీవ్రమైన వేసవి నుంచి తప్పించి జనవరిలో లేదా అక్టోబర్-ఏప్రిల్ మధ్య సుదీర్ఘ విండోలో నిర్వహించాలని సూచించాడు. ఐపీఎల్ అనేది ఇప్పుడు ప్రపంచంలోనే ఒక పెద్ద శక్తి అని, దాని ఎదుగుదలను కొనసాగించాలంటే సొంతంగా ఒక విండోను సృష్టించుకోగల సత్తా దానికి ఉందని మోదీ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. "ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్ క్యాలెండర్ గురించి చాలామందికి ప్రాథమిక అవగాహన లోపించింది. ఐపీఎల్ నిర్వహణకు ఐసీసీ ప్రత్యేకంగా విండో కేటాయించాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ అనేది బీసీసీఐ యాజమాన్యంలో నడిచే ఒక దేశీయ టోర్నమెంట్. దానిని ఎప్పుడు నిర్వహించాలనేది బీసీసీఐ నిర్ణయిస్తుంది. అంతర్జాతీయ సిరీస్‌లు, ఆటగాళ్ల లభ్యత వంటివి నిర్వహించుకోవాలే తప్ప, క్యాలెండర్‌లో చోటు కోసం అనుమతి అడగాల్సిన పనిలేదు" అని స్పష్టం చేశాడు. ఐపీఎల్ శక్తిని వివరిస్తూ.. "ప్రారంభంలో ఐపీఎల్‌తో పోటీ పడతామని బాలీవుడ్ పరిశ్రమ భావించింది. కానీ, ఐపీఎల్ దేశం దృష్టిని ఆకర్షించినప్పుడు ఏం జరుగుతుందో వారు త్వరగానే తెలుసుకున్నారు. సినిమా రిలీజ్‌లు వాయిదా పడ్డాయి, ప్రైమ్ టైమ్ టీవీ కార్యక్రమాలు దెబ్బతిన్నాయి. ఐపీఎల్ ఎప్పుడూ బాలీవుడ్‌ను విండో అడగలేదు, బాలీవుడ్డే ఐపీఎల్‌కు అనుగుణంగా సర్దుకుపోయింది" అని మోదీ గుర్తుచేశాడు. ఫుట్‌బాల్‌లో ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్)కు ఎలాంటి ప్రాముఖ్యత ఉందో, క్రికెట్‌లో ఐపీఎల్‌కు అలాంటి స్థానం ఉందని ఆయన పోల్చారు. "ప్రపంచంలోని అగ్రశ్రేణి క్రికెటర్లకు ఆర్థిక అవకాశాలు ఎక్కడున్నాయో బాగా తెలుసు. ఒక ఐపీఎల్ కాంట్రాక్ట్ వారి వార్షిక సంపాదనలో గణనీయమైన వాటాను అందిస్తుంది. ఈ ఆర్థిక వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు" పేర్కొన్నాడు. అదే సమయంలో గతంలో నిలిచిపోయిన ఛాంపియన్స్ లీగ్ టీ20 పునరుద్ధరణ ఆలోచనను తాను సమర్థించడం లేదని మోదీ స్పష్టం చేశాడు. "ప్రస్తుతం ఐపీఎల్ ఫ్రాంచైజీల యజమానులే ఇతర దేశాల లీగ్‌లలోనూ జట్లను కొనుగోలు చేశారు. ఒకే యాజమాన్యం కింద ఉన్న జట్లు ఒకదానికొకటి పోటీ పడటం వల్ల 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న ఐపీఎల్‌ను మరింత బలోపేతం చేయాలి కానీ, మరో టోర్నమెంట్ అవసరం లేదు" అని వివరించాడు. "తీవ్రమైన ఏప్రిల్-మే ఎండల నుంచి ఐపీఎల్‌ను తప్పించి, మెరుగైన వాతావరణంలో నిర్వహించాలి. దీనివల్ల ఆటగాళ్లకు సౌకర్యంగా ఉండటమే కాకుండా బ్రాడ్‌కాస్టర్లకు, స్పాన్సర్లకు మరింత విలువ చేకూరుతుంది. ఈ ఆర్థిక వాస్తవాన్ని ఐసీసీ, ఇతర క్రికెట్ బోర్డులు గుర్తించి, ఐపీఎల్‌కు అనుగుణంగా తమ ప్రణాళికలను మార్చుకోవాలి. నిన్నటి ఆర్థిక సూత్రాలతో రేపటి క్రికెట్‌ను నడపలేరు. ఐపీఎల్ మార్కెట్‌ను అనుసరించడానికి పుట్టలేదు, మార్కెట్‌ను మార్చడానికే పుట్టింది" అని మోదీ చెప్పుకొచ్చాడు.

ఖవాజా చెప్పిందంతా నూటికి
నూరు శాతం నిజం..

'శాండ్‌పేపర్ గేట్'పై నోరు విప్పిన వార్నర్



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ గేట్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ ఘటనపై ఎనిమిదేళ్లుగా మౌనంగా ఉన్న ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్, ఎట్టకేలకు తన మౌనాన్ని వీడాడు. ఈ వివాదంపై ఇటీవల ఉస్మాన్ ఖవాజా చేసిన వ్యాఖ్యలకు పూర్తి మద్దతు ప్రకటించాడు. ఖవాజా చెప్పిందే నూటికి నూరు శాతం నిజమని, నిజానిజాలు బయటకు రావాల్సిన సమయం ఆసన్నమైందని వార్నర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పంచుకున్నాడు.

దర్యాప్తు ఓ ప్రహసనం

ఈ వివాదంపై అప్పట్లో జరిగిన విచారణ ప్రక్రియను వార్నర్ తీవ్రంగా తప్పుబట్టాడు. అది లోపభూయిష్టంగా, హడావుడిగా జరిగిందని ఆరోపించాడు. "ఈ అంశంపై మాట్లాడి ఎనిమిదేళ్లు అవుతోంది. ఉస్మాన్ ఖవాజాకు నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను. నువ్వు చెప్పింది 100 శాతం నిజం. ఇప్పుడు అందరికీ నిజం తెలిసింది. ఎనిమిదేళ్ల తర్వాత ఎందుకు మాట్లాడుతున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇది ఉస్మాన్ కథ, అతను నమ్మిన విషయం. అప్పట్లో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ పక్కనే ఉస్మాన్ కూర్చున్నాడు. కానీ అతడిని విచారించలేదు. ఇది ఎలాంటి సమగ్ర విచారణో నాకైతే అర్థం కావడం లేదు" అని వార్నర్ నిలదీశాడు.

కుటుంబంపై తీవ్ర ప్రభావం

ఈ వివాదం తన కుటుంబంపై చూపిన ప్రభావం గురించి వార్నర్ భావోద్వేగంగా మాట్లాడాడు. ఇటీవలే తన కుమార్తెలకు ఈ ఘటన గురించి వివరించాల్సి వచ్చిందని తెలిపాడు. "గత రెండు రోజులుగా నా కుమార్తెలకు అసలేం జరిగిందో వివరిస్తున్నాను. ముఖ్యంగా నా 12 ఏళ్ల కుమార్తె ఐవీ, అప్పట్లో మా చుట్టూ అన్ని కెమెరాలు ఎందుకున్నాయని, మేం టీవీలో ఎందుకు ఏడ్చామని అడిగింది. అది చెప్పడం చాలా కష్టంగా అనిపించింది. కానీ, 'అమ్మాయిలూ, ఎప్పుడూ నిజమే చెప్పండి, ఎందుకంటే అబద్ధాలు ఏదో ఒకరోజు బయటపడతాయి' అని వారికి చెప్పాను" అని వార్నర్ పేర్కొన్నాడు. ఈ కష్టకాలంలో తన కుటుంబంతో పాటు స్టీవ్ స్మిత్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ కుటుంబాలు కూడా ఎంతో నరకాన్ని అనుభవించాయని గుర్తుచేసుకున్నాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా శాండ్ పేపర్ తో బంతి ఆకారాన్ని మార్చేందుకు ప్రయత్నించిన ఘటన ఆస్ట్రేలియా క్రికెట్‌లో పెను దుమారం రేపింది. ఈ ఘటనలో స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ మాత్రమే దోషులని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) తేల్చింది. దీంతో స్మిత్, వార్నర్‌పై 12 నెలలు, బాన్‌క్రాఫ్ట్‌పై 9 నెలల నిషేధం విధించింది.

ముగ్గురు ఆటగాళ్లే కాదని, జట్టు మొత్తానికీ తెలుసన్న ఖవాజా

కాగా, ఈ బాల్ ట్యాంపరింగ్ కుట్ర గురించి కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే కాదని, పర్యటనలో ఉన్న జట్టు సభ్యులందరికీ ముందే తెలుసని ఖవాజా తెలిపాడు. "ఆ తప్పు మా అందరిదీ. కేవలం బ్యాటర్లు, బౌలర్లు లేదా సహాయక సిబ్బంది మాత్రమే కాదు. మేమంతా అందులో భాగస్వాములమే" అని స్పష్టంగా పేర్కొన్నాడు. తన ఆత్మకథ 'సర్వైవ్'లో ఈ విషయాలను వెల్లడించాడు. అయితే, ఇప్పుడు వార్నర్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదంపై కొత్త చర్చ మొదలైంది. ఇది క్రికెట్ ఆస్ట్రేలియాను ఇరకాటంలోకి నెట్టే అవకాశం కనిపిస్తోంది.

గంభీర్ కీలక నిర్ణయం.. రెండుగా విడిపోనున్న టీమిండియా కోచింగ్ బృందం!



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా కోచింగ్ సిబ్బంది రెండుగా విడిపోనుంది. వన్డేలు, టెస్టు సిరీస్‌లకు వేర్వేరుగా సన్నద్ధమయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నవంబర్ 10న హామిల్టన్‌లో జరిగే మూడో వన్డే తర్వాత ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి. అయితే తుది నిర్ణయం ఇంకా ఖరారు కాలేదని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ వెల్లడించాడు. ప్రస్తుత ప్రణాళిక ప్రకారం.. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే వన్డే జట్టుతోనే కొనసాగనున్నారు. మిగిలిన రెండు వన్డేల కోసం జట్టుతో కలిసి మౌంట్ మాంగనూయికి వెళ్లనున్నారు. మరోవైపు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ టెస్టు జట్టుతో కలిసి వెల్లింగ్టన్‌కు వెళ్లనున్నారు. అక్కడ టెస్టు సిరీస్‌కు సన్నాహక శిబిరంలో పాల్గొంటారు. 2027లో వన్డే ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ఆ ఫార్మాట్‌పైనా ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందని కొటక్ తెలిపాడు. గంభీర్ వన్డే జట్టుతో ఉండే అవకాశం ఉందని, అయితే తుది నిర్ణయం ఆయనే తీసుకుంటారని చెప్పారు. ప్రణాళికలో మార్పులు ఉండొచ్చని స్పష్టం చేశాడు. ఇక టెస్టు సిరీస్ కోసం భారత ఆటగాళ్ల ప్రాక్టీస్ సెషన్ నవంబర్ 11న ప్రారంభం కానుంది. తొలి టెస్టు నవంబర్ 19న వెల్లింగ్టన్‌లో మొదలవుతుంది. ఈలోగా ఐదు నుంచి ఆరు ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. న్యూజిలాండ్ పరిస్థితులకు అలవాటు పడటంతో పాటు ఆటగాళ్ల ఫిట్‌నెస్, పని భారంపై దృష్టి పెట్టనున్నారు. వన్డే జట్టు నుంచి గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీ, అర్ష్‌దీప్ సింగ్ కూడా టెస్టు జట్టుకు సహకరించేందుకు న్యూజిలాండ్‌లోనే ఉండనున్నారు. నెట్ బౌలర్లుగా వ్యవహరించడంతో పాటు అవసరమైతే రిజర్వ్ ఆటగాళ్లుగా అందుబాటులో ఉంటారు.



దీపావళి వేళ స్పెషల్ ఫొటోషూట్..

విమర్శలు ఎదుర్కొంటున్న రకుల్ ప్రీత్ సింగ్!

స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ రీసెంట్‌గా దీపావళి పండుగ సందర్భంగా దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అవి పెద్ద చర్చకు దారితీశాయి. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ట్రెడిషనల్ లెహంగాలో ఆమె ఎంతో అందంగా మెరిసినప్పటికీ, కొంతమంది నెటిజన్లు మాత్రం ఆమె లుక్ పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. హిందూ పండుగలను టార్గెట్ చేస్తూ ఆమె వేసుకునే బట్టలపై జరుగుతున్న రచ్చ ఏంటో ఇప్పుడు చూద్దాం. దీపావళి పండగను పురస్కరించుకుని రకుల్ ట్రెడిషనల్ ఎథ్నిక్ వేర్‌లో కొన్ని పిక్స్ షేర్ చేసింది. ఎల్బో-స్లీవ్ ప్యాచ్‌వర్క్ బ్లౌజ్, రాణి-పింక్ ప్యానెల్ లెహంగా ధరించి, ముత్యాల చంద్రబాలీస్ జ్యువెలరీతో ఆమె అదిరిపోయేలా కనిపించింది. అయితే ఈ ఫోటోలు చూసిన కొందరు నెటిజన్లు మాత్రం ఆమెపై మండిపడుతున్నారు. ఇక హిందూ పండుగల సమయంలోనే హీరోయిన్లు కావాలనే ఇలాంటి గ్లామర్ డ్రెస్సులు వేస్తారంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో కొంతమంది నెటిజన్లు రకుల్ పాత ఫోటోలను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. ఈద్ పండుగ రోజు ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో నిండుగా బట్టలు వేసుకునే నటీమణులు, హిందూ పండుగల వచ్చేసరికి మాత్రం గ్లామర్ డ్రెస్సులు ఎందుకు వేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. దీపావళికి, ఈద్‌కు ఆమె వేసుకున్న డ్రెస్సుల ఫోటోలను పక్కపక్కన పెట్టి మరీ ట్రెండ్ చేస్తున్నారు. పండుగలను అవమానించడానికే ఇలా చేస్తున్నారంటూ దారుణమైన కామెంట్లు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు రకుల్ కెరీర్ పరంగా చూస్తే, నవంబర్ 5న రిలీజైన భారీ బడ్జెట్ సినిమా 'రామాయణం'తో అరివీర భీకరమైన హిట్ అందుకుంది. నితీశ్ తివారీ తెరకెక్కించిన ఈ విజువల్ వండర్‌లో రణ్‌బీర్, సాయి పల్లవి, యశ్ లాంటి పెద్ద స్టార్లతో పాటు రకుల్ కూడా ఒక కీలక పాత్రలో నటించింది. ఇందులో ఆమె చేసిన 'శూర్పణఖ' పాత్ర సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలిచింది.

లిటిల్ హార్ట్స్ ఫస్ట్ ఛాయిస్ నేనే.. కానీ.. ఆ అదృష్టం ఇప్పుడు దొరికింది!

'90స్ ఏ మిడిల్ క్లాస్' బయోపిక్ డ్రామా సిరీస్ లో కీలక పాత్ర పోషించి, అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసినా మౌళి.. 'లిటిల్ హార్ట్స్' సినిమాతో హీరోగా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అలాంటి ఈయన తాజాగా నటిస్తున్న మరో చిత్రం 'దొంగ నా కొడుకు'. నవంబర్ 13వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రంతో తెలుగు ఆడియన్స్ ను తన అద్భుతమైన నటనతో మెస్మరైజ్ చేయడానికి సిద్ధమయ్యింది సుష్మిత శెట్టి. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొన్న ఈమె.. తన అందంతో, చక్కటి స్మైల్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించింది. తన అందంతో అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే ఒక ఇంటర్వ్యూలో పాల్గొని.. లిటిల్ హార్ట్స్ సినిమా ఫస్ట్ ఛాయిస్ తానే అంటూ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. "లిటిల్ హార్ట్స్ సినిమాకి మొదట నన్నే సంప్రదించారు. స్క్రీన్ టెస్ట్ అయ్యింది. ఫైనల్ కూడా అయిపోయింది. హీరోయిన్గా ఆ సినిమాతోనే నేను ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. కానీ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం 'జగమే సంగీతం' అనే సినిమా చేస్తున్నప్పుడు.. ఈ సినిమా కోసం నన్ను సంప్రదించారు. అయితే అక్కడ ప్రైమ్ టైం లో జరిగేటప్పుడు ఈ సినిమాకి డేట్స్ ఇవ్వడం కుదరలేదు. ముఖ్యంగా రెండు సినిమాలకు డేట్స్ ను బ్యాలెన్స్ చేయలేకపోయాను. ఈ ఒక్క కారణంతోనే లిటిల్ హార్ట్స్ సినిమాని నేను కోల్పోయాను" అంటూ తెలిపింది సుష్మిత శెట్టి. అయితే అప్పుడు మౌళితో నటించే అవకాశాన్ని కోల్పోయినప్పటికీ.. ఇప్పుడు మళ్ళీ దొంగ నా కొడుకు అనే సినిమాలో అవకాశం లభించడం సంతోషంగా ఉంది అని తెలిపింది.ఈ చిత్రానికి శ్రీను కంబల దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు క్రైమ్ డ్రామా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



కుర్రకారుకు కొత్త క్రష్.. ఆకట్టుకునే అందంతో!

ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీకి సెలబ్రిటీల వారసుల రాక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చేస్తోంది.. అటు నూతన నటీనటులతో పాటు ఇటు సెలబ్రిటీల వారసుల మధ్య పోటీ గట్టిగా సాగుతోంది. నువ్వా నేనా అనే రేంజ్ లో తమ అద్భుతమైన నటనతో, అత్యద్భుతమైన కథల ఎంపికలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. కథ కంటెంట్ బాగుంటే స్టార్డంతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో యువ నటీనటులు కూడా సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పటికే ఇండస్ట్రీలోకి కొంతమంది సెలబ్రిటీల వారసులు అడుగుపెట్టి సత్తా చాటుతుండగా ఇప్పుడు మరో సెలబ్రిటీ కిడ్ కూడా ఎంట్రీ ఇచ్చేసింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ సీనియర్ నటుడు శ్రీకాంత్, సీనియర్ హీరోయిన్ ఊహ దంపతుల కుమార్తె మేధా మేక. యువతను లక్ష్యంగా చేసుకుంటూ అందమైన ప్రేమ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది . మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'మైత్రి ఇన్ లవ్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతోంది మేధా.. సహాయ దర్శకుడిగా తన కెరియర్ను మొదలుపెట్టి, హీరోగా ఇండస్ట్రీకి పరిచయమవుతున్న జై జస్తి ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. అలాగే పృథ్వీ వనం నూతన దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ గీతా రచయిత రామ జోగయ్య శాస్త్రి తనయుడు సాయి హర్ష ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా పూజా కార్యక్రమాలలో కనిపించి, తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఇప్పుడు మిగతా హీరోయిన్ల లాగే తాను కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయింది .ఈ మేరకు ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారుతున్నాయి. రాత్రి వేళల్లో దీపావళి సందర్భంగా బ్లాక్ చుడీదార్ లో చాలా సింపుల్ లుక్ లో కనిపించి అభిమానుల హృదయాలను దోచుకుంది.



హీరోయిన్ అవ్వాలంటే.. అందమే ముఖ్యమా.. జాన్వీ..?

హీరోయిన్లు అంటే అందంగా ఉండాలా.. ఇప్పుడు ఈ ప్రశ్న మరోసారి జాన్వి కపూర్ వల్ల సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. జాన్వి కపూర్ తెలిసి మాట్లాడుతుందో, తెలియక మాట్లాడుతుందో.. తెలియదు కానీ.. ఆమె మాట్లాడే ప్రతి మాట ప్రస్తుతం మాత్రం ఎన్నో వివాదాలకు దారితీస్తోంది. ఈ మధ్యనే ఈ హీరోయిన్ పెద్ది సినిమా విషయంలో సౌత్ దర్శకులపై చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారం రేపాయో తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఆమె చేసిన వ్యాఖ్యలు హీరోయిన్.. రూపురేఖలపై వివాదాలు తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా ఆమె మాటలు విన్న తర్వాత హీరోయిన్లు కావాలనుకునే అమ్మాయిలు, సాధారణ యువతులు తమ సహజమైన అందం గురించి ఆలోచించే పరిస్థితి వస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జాన్వి కపూర్ ఆమె పిన్ని మహేశ్వరి తో.. ఇచ్చిన ఇంటర్వ్యూలో జాన్వీ తన తల్లి, దివంగత నటి శ్రీదేవి గురించి ఆసక్తికర విషయాలు చెప్పింది. మొదట్లో తాను సినిమాల్లోకి రావడంపై శ్రీదేవికి అంతగా ఆసక్తి లేదని జాన్వీ వెల్లడించింది. అయితే ముక్కు సర్జరీ చేయించుకున్న తర్వాత తన తల్లికి తనపై నమ్మకం వచ్చిందని సరదాగా పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వి కపూర్ కేవలం.. తన లైఫ్ లో జరిగిందే చెప్పి ఉండవచ్చు. కానీ ఒక హీరోయిన్ మాట్లాడేటప్పుడు.. చాలా విషయాలు ఆలోచించి మాట్లాడాలి. ఎందుకంటే వాళ్లు మాట్లాడేవి నేటితరం యువకులపై కూడా ప్రభావం చూపుతూ ఉంటాయి. అందుకే ఇప్పుడు చాలామంది జాన్వి వ్యాఖ్యాలపై సోషల్ మీడియాలో మండిపడుతున్నారు.

ఇలాంటి మాటలు విన్నప్పుడు సాధారణ అమ్మాయిల్లో అభద్రతా భావం పెరిగే అవకాశం ఉంది. హీరోయిన్ కావాలంటే ముక్కు, ముఖం అందంగా ఉండాలని, సహజమైన రూపంలో మార్పులు చేసుకోవాలని భావించే పరిస్థితి రావచ్చు. కానీ మన సినిమా ఇండస్ట్రీలో కేవలం అందం అనేదే కీలక పాత్ర అయితే పోషించడం లేదు.. అని ఎంతోమంది ప్రూవ్ చేసిన హీరోయిన్లు కూడా ఉన్నారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA